بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:**
ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
**Qadian**

సంపుటి: **7**
సంచిక : **48**
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**01 డిసంబర్ 2022 క్రీ, శ. 06 జమాది ఉల్ అవ్వల్ 1444 హి,ఖ. 01 ఫతహ్ 1401 హి, శ.**

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قَالَ مُوۡسٰی لِقَوۡمِہِ اسۡتَعِیۡنُوۡا بِاللّٰہِ وَاصۡبِرُوۡا ۚ اِنَّ الۡاَرۡضَ لِلّٰہِ ۟ۙ یُوۡرِثُہَا مَنۡ یَّشَآءُ مِنۡ عِبَادِہٖ ؕ وَالۡعَاقِبَۃُ لِلۡمُتَّقِیۡنَ ○ (اعراف:129)

**అనువాదం:** మూసా తన జాతితో ఇట్లనెను. “ అల్లాహ్‌తో సహాయమును కోరుడు. సహనమును పాటించుడు. నిశ్చయముగా దేశము అల్లాహ్‌దే. అతడు తమ దాసులలో కోరిన వారిని దాని వారసునిగా చేయును. (ఉత్తమ) అంతమునిష్టాపరులదే అగుచుండును.”
**(ఆరాఫ్: 129).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِکْ لَنَا فِیْ عُمْرِہٖ وَاَمْرِہٖ

తల్లి వలే స్వాభావికముగా ఉత్సాహంతో పుణ్యము చేయువారు ఎన్నడు కూడ తమ ఉపకారములను ప్రస్తావించరు. అందుకే పుణ్యకార్యములలో చివరి స్థాయి తల్లివలే స్వాభావిక ఉత్సాహంతో వ్యవహరించుట. కావున ఈ సూక్తి కేవలం మానవులకే పరిమితం కాకుండా దేవునితో కూడ న్యాయబద్ధముగా వ్యవహరించుమని తెలియజేస్తుంది.

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

మీరు మానవజాతితో న్యాయబద్ధముగా వ్యవహరించుము. వారు మీకు ఎలాంటి మంచిని తలపెట్టకున్నను అంతకు మించి వారికి మంచిని చేయుము. మరల అన్నింటిని మించి ఒక తల్లి తన పిల్లలతో వ్యవహరించునట్లుగా మీరు కూడ దైవ ప్రాణులతో వాస్తవానికి వారి స్వంత బంధువుల కన్న ఎక్కువ సానుభూతితో వ్యవహరించుము. ఎందుకనగా ఉపకారంలో స్వార్థమనే స్వభావం దాగి ఉంటుంది. కొన్ని సందర్భాలలో ఉపకారం చేయువారు తమ ఉపకారమును గుర్తుచేస్తుంటారు. కాని తల్లి వలే స్వాభావికముగా ఉత్సాహంతో పుణ్యము చేయువారు ఎన్నడు కూడ తమ ఉపకారములను ప్రస్తావించరు. అందుకే పుణ్యకార్యములలో చివరి స్థాయి తల్లివలే స్వాభావిక ఉత్సాహంతో వ్యవహరించుట. కావున ఈ సూక్తి కేవలం మానవులకే పరిమితం కాకుండా దేవునితో కూడ న్యాయబద్ధముగా వ్యవహరించుమని తెలియజేస్తుంది. దేవునితో న్యాయబద్ధముగా వ్యవహ రించడమనగా, అతని అనుగ్రహాలను గుర్తుచేసుకొంటూ అతని పట్ల విధేయతను కనబర్చుట. దేవునికి ఉపకారం చేయడమనగా, అతన్ని మనం చూస్తున్నట్లుగా ఖచ్చితమైన నమ్మకాని కల్గియుండడం. దేవునితో ఇయితా ఇజిల్ ఖుర్బా అనగా స్వర్గం లభిస్తుందనే ఆశతోగాని, నరకంలో వేయబడుతామనే భయంతో గాని కాకుండా ప్రేమతో, విధేయతతో అతనిని ఆరాధించడం. ఒకవేళ స్వర్గ నరకాలు లేకున్నను అతని పట్ల ఉన్నటువంటి అభిమానం, విధేయతలో ఎలాంటి వ్యత్యాసం రాకుండా అతనిని ఆరాధించవలెను. మిమ్ములను శపించువారికి శుభములు కలుగాలని ఆశించుమని ఇంజీలు బోధిస్తుంది. కాని పవిత్ర ఖుర్ఆన్ మాత్రం నీవు నీ స్వంతముగా ఏ ఆకాంక్షను కోరుకొనకుము అని బోధిస్తుంది. ఇలాంటి వ్యక్తితో ఏ విధముగా వ్యవహరించాలని దైవ తేజస్సుకు నిలయమైన నీ హృదయాన్ని ఫత్వా అడుగుము. ఈ శపించువాడు కరుణించబడుటకు అర్హుడని, ఆకాశంపై ఇతనిని ఎవరు శపించడం లేదని ఒకవేళ అల్లాహ్ తాలా మీ మనస్సుకు తెలియజేయబడినచో దేవునికి శత్రువు కాకుండా ఉండుటకై నీవు కూడ అతనిని శపించకుము. కాని ఒకవేళ నీ బుద్ధి అతడు మందబుద్ధివాడు కాదని గ్రహించినచో, ఆకాశంపై ఇతడు శపించబడువాడని నీ మనస్సుకు తెలియజేయబడినచో ఏ ప్రవక్త కూడ షైతాన్ కొరకు శుభములను ఆశించనట్లుగా నీవు కూడ అతని కొరకు శుభములను ఆశించకుము. ఏ ప్రవక్త కూడ షైతాన్‌ను శపించకుండా వదిలిపెట్టలేదు. కాని ఆం నీవు మాత్రం ఒకరిని శపించుటలో తొందరపడకుము. ఎందుకనగా అపోహాలలో అనేకములు అవాస్తవములే. ఇలాంటి స్థితిలో అనేక శాపములు శపించువారికే వర్తిస్తాయి. జాగ్రత అడుగులు వేయుము. పూర్తి స్థాయిలో పరిశీలించిన తదుపరియే ఏదేని పనిని ప్రారంభించుము. దేవున్ని సహాయము అర్జించుము. ఎందుకనగా మీరు అంధులు. కావున పొరపాటున కూడ న్యాయబద్ధుడిని దౌర్జన్యుడిగా, సత్యవంతుడిని అబద్ధీకుడిగా భావించకుము. ఇలా జరిగినచో నీ దేవుడి కోపానికి నీవే కారకుడవు అవుతావు. నీ సత్కార్యములన్నియు వ్యర్థమవగలవు. మరల నీవు నీ సత్కార్యములను ప్రజలకు కనిపించకుండా చేయుమని ఇంజీల్ బోధిస్తుంది. కాని పవిత్ర ఖుర్ఆన్ మాత్రం నీ సత్కార్యములన్నియు ప్రజలకు కనిపించకుండా చేయకుము అని బోధిస్తుంది. ఒకవేళ నీవు గోప్యముగా చేయునట్టి సత్కార్యముల వలన నీ వ్యక్తిత్వానికి అవి ప్రయోజనం చేకూర్చుచున్నచో అట్టి కారణాల వలన ఆయా సత్కార్యములను గోప్యముగానే చేయుమని, అదే విధముగా బహిరంగముగా చేయునట్టి సత్కార్యముల వలన ప్రజలకు ప్రయోజనం చేకూర్చునని భావించినచో నీకు రెట్టింపు పుణ్యము లభించుటకై ఆయా సత్కార్యములను బహిరంగముగానే చేయుమని ఆదేశిస్తుంది. ఫలితముగా అటి సత్కార్యముల ప్రాధాన్యత తెలియని బలహీన ప్రజలు కూడ మిమ్ములను అనుసరిస్తూ ఆయా సత్కార్యములను చేయుదురు. మొత్తానికి అల్లాహ్ తాలా తన గ్రంథములో సిర్రన్ వ అలానియతన్ (అర్రాద్: 23) అని తెల్పినాడు. అనగా గోప్యముగా మరియు బహిరంగముగా ధాన ధర్మాలు చేయుము. ఈ ఆదేశాల వాస్తవికతను కూడ అతడే వివరించినాడు. దీని అర్థమేమనగా కేవలం ప్రజలకు మాటలతో నచ్చజెప్పడమే గాకుండా ఆచరణాత్మకముగా ప్రోత్సహించుమని అర్థం. ఎందుకనగా అన్ని చోట్ల మాటలు ప్రభావంను చూపలేవు. అనేక చోట్ల ఆదర్శమే ప్రభావాన్ని చూపుతుంది.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

కఅబ్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు. వారు తన తండ్రిని గూర్చి ఇలా తెలిపారు. వారికి మేకలుండేవి. అవి సలఅ పర్వతముపై మేస్తుండేవి. మా సేవకురాలు ఒకరు మా మేకలో ఒక మేక చనిపోవడాన్ని గమనించింది. ఆమే ఒక రాయిని తీసుకొని ఆ మేకను (జబాఅ ) కోసివేసింది. హజ్రత్ అకబ్ రజి తమ కుటుంబీకులతో ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఈ విషయంను గూర్చి అడిగి తెలుసుకోకుండా ఎవరు ఆ మాంసాన్ని తినకూడదని అన్నాను. లేదా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి ఎవరినైన పంపించి ఈ విషయంను గూర్చి తెలుసుకోనంత వరకు అని అని ఉండవచ్చును. వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఈ మాసంను గూర్చి అడుగగా, లేదా ఎవరినైన పంపించి అడిగించగా, హుజూర్ (స) ఆమాంసాన్ని తినవచ్చునని అనుమతి నిచ్చారు. ఉబైదుల్లాహ్ ఇలా అన్నారు. నాకు నచ్చిన విషయమేమనగా, ఆమే ఒక సేవకురాలైనా కూడ మేకను (జబాఅ) చేసింది.

విశ్లేషణ: హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలీ ఉల్లాహ్ షా రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు. ఈ హదీస్ హలాల్ మరియు హరామ్ పరిధికి చెందినది కాదు. పర్యవేక్షణకు చెందినది. ఆ సేవకురాలు ఆ మేకలుగల వ్యక్తి యాజమాన్యంలో ఉన్నది. అందుకే ఆ మేకల మందను కాపాడవలసిన బాధ్యత ఆమేపై ఉన్నది. అందుకే ఆమే ఎంతో సమయస్ఫూర్తిని ప్రదర్శిస్తూ చనిపోతున్న మేకను చూసి వెంటనే జబాఅ చేసింది. ఇలా పర్యవేక్ష బాధ్యతలు తీసుకున్నవారు, యాజమాన్య బాధ్యత ఉన్నవారు చేయవచ్చును. అది సమంజసమే అనబడుతుంది. పర్యవేక్షకుడు నష్టాన్ని నుండి కాపాడడానికి తప్పని పరిస్థితులలో అలా చేయు అధికారంను కల్గియుంటాడు. **(బుఖారి కితాబుల్ బుయూఉ సంపుటి4, ప్రచురణ 2008).**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

బద్రీ అనుచరుల ప్రస్తావనలో క్రమంగా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తాలా అన్హు గారి ప్రస్తావన మరియు వారి రజి విశిష్టతలను గూర్చిన పరంపర కొనసాగుతుంది.

మక్కా జీవితంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి రోజు రెండు మూడు సార్లు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఇంటికి వెళ్ళివచ్చేవారు. ఈ భాగ్యము మరియు అనుగ్రహం వారి రజికి దక్కినది.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనారోగ్యపు చివరి రోజులలో ఇలా తెలిపారు. అబూబకర్ బిన్ అబూ ఖుహాఫాను మించి ప్రజలలో ఎవరు కూడ నాకు ప్రాణ పరంగా, ఆర్థిక పరంగా సహాయాన్ని అందించలేదు. ఒకవేళ నేను ప్రజలలో ఎవరినైన నా మిత్రుడిగా చేసుకోదలచినచో తప్పకుండా అబూబకర్ రజినే మిత్రుడిగా చేసుకునేవాడిని.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హంతబ్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలను చూసి ఇలా అన్నారు. వీరు ఇరువురు రెండు కన్నులు మరియు రెండు చెవులను పోలినవారు. అనగా నాకు అత్యంత సన్నిహితులు.

హజ్రత్ అనస్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ పర్వతంపై ఉన్నారు. హుజూర్ (స) కు తోడుగా హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ఉస్మాన్ రజిలు కూడ ఉన్నారు. ఆ సమయంలో ఆ పర్వతం కదలసాగింది. హుజూర్ (స) ఇలా అన్నారు. ఓ ఉహద్! నిలకడగా ఉండుము. బహుశా నా దృష్టిలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కాలును ఆ పర్వతంపై కొట్టారు అని అనుకుంటాను. ఎందుకనగా నీపై ఒక ప్రవక్త, ఒక సత్యవంతుడు, ఇద్దరు అమరులు తప్ప మరెవరు లేరు.

మొదటి ప్రస్తావన గౌ॥ అబ్దుల్ బాసిత్ గారిది. వీరు ఇండోనేషియా అమీర్‌గా కొనసాగేవారు. అక్టోబర్ 8వ తేదిన 71 సంవత్సరాల వయస్సులో వీరు మృతి చెందారు ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 28 అక్టోబర్ 2022, (28 ఇఖాఅ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ టేలీఫోర్డ్ ఇస్లామాబాద్ యు.కే లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ -

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ○ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ○

اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ○

బద్రీ అనుచరుల ప్రస్తావనలో క్రమంగా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తాలా అన్హు గారి ప్రస్తావన మరియు వారి రజి విశిష్టతలను గూర్చిన పరంపర కొనసాగుతుంది. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి గారి స్థాయి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి రజిను గూర్చి ఏ విధముగా ఆలోచించేవారు. వారి రజికు ఎలాంటి స్థాయిని ఇచ్చేవారు అనే అంశాలకు చెందిన కొన్ని కథనాలను ప్రస్తావించుతాను.

మక్కా జీవితంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి రోజు రెండు మూడు సార్లు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఇంటికి వెళ్ళివచ్చేవారు. ఈ భాగ్యము మరియు అనుగ్రహం వారి రజికి దక్కినది. (సహి బుఖారి, కితాబుల్ మనాకిబుల్ అన్సార్, బాబ్ హిజ్రతున్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం వ అస్‌హాబ ఇలల్ మదీనాతు, కథనము సంఖ్య 3905)

హజ్రత్ అమ్రూ బిన్ ఆస్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి రజిను అస్సలాసిల్ యుద్ధానికి సేనాధిపతిగా నియమించారు. ఇలా అన్నారు. నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి వచ్చాను. ఆపై ఇలా అడిగాను. ప్రజలలో అందరిలో మీకు ఎక్కువ ప్రియమైనవారు ఎవరు?. అందుకు హుజూర్ (స) హజ్రత్ ఆయిషా రజి అని తెలిపారు. మరల నేను పురుషులలో ఎవరు? అని అడిగాను. అందుకు హుజూర్ (స) వారి తండ్రి అని తెలిపారు. మరల నేను వారి తరువాత ఎవరు? అని అడిగాను. అందుకు హుజూర్ (స) ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి అని తెలిపారు. ఆ తరువాత హుజూర్ (స) మరికొంత మంది పురుషుల పేర్లను కూడ తెలిపారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం, బాబ్ ఖౌలన్నబియు సల్లల్లాహు అలైహి వసల్లం లౌ కుంత ముత్తఖిజన్ ఖలీలన్, హదీస్ 3662)

హజ్రత్ సల్మా బిన్ అకూఅ రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "అబూబకర్ రజి ప్రజలందరిలో ఉత్తములు, గొప్పవారు. కాని ప్రవక్తలు రానిచో " (కంజూలుల్ ఆమాల్, సంపుటి 6, భాగం 11, పుట 248, ఫజాయిల్ అబూబకర్ సిద్దీఖ్ రజి, కథనము సంఖ్య 32548, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2004)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నా సమాజీకులలో నా సమాజంపై అందరి కంటే ఎక్కువగా దయాగుణాన్ని, కరుణా స్వభావాన్ని ప్రదర్శించువారు అబూబకర్ ఒక్కరే. (సునన్ తిర్మిజి, అబువాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబ్ ముఆజ్ బిన్ జబల్...... కథనము సంఖ్య 3790)

హజ్రత్ అబూసయీద్ ఖుద్రీ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్ల ఇలా తెలిపారు. ఉన్నత స్థాయిని పొందినవారిని వారి కంటే తక్కువ స్థాయి గలవారు మీరు ప్రకాశించుతున్న నక్షత్రాన్ని చూసినట్లుగా చూస్తారు. అనగా ఉన్నత స్థాయిలో ఉన్నవారు చాలా ఉన్నతముగా ఉంటారు. వారి కంటే తక్కువ స్థాయి గలవారు మీరు ఏవిధముగానైతే ఆకాశంలో ప్రకాశించుతున్న నక్షత్రాన్ని చూస్తుంటారో వారిని కూడ అలాగే చూడడం జరుగుతుంది. వారిలో అబూబకర్ రజి, ఉమర్ రజిలు కూడ ఉన్నారు. అనగా వారిది అత్యున్నత స్థాయి. వారిని ప్రజలు ఆకాశంలో ఉన్న నక్షత్రాలను చూసినట్లుగా చూస్తారు. హుజూర్ (స) ఇలా తెలిపారు. వారు ఇరువురు ఎంత గొప్పవారో. (సునసుత్తిర్మిజి, అబువాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబ్ అబూబకర్ సిద్దీఖ్ రజి... కథనము 3658)

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నాపై ఎవరి ఉపకారం లేదు. అందరికి పరోపకారం చేశాను. కాని అబూబకర్ రజికు చేయలేదు. వారి ఉపకారం మాపై ఉన్నది. వారికి ఈ ఉపకారపు ప్రతిఫలాన్ని అల్లాహ్ తాలా ప్రళయ దినమును ఇచ్చును.

(సునన్ తిర్మిజి, అబువాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబ్ అబూబకర్, కథనము సంఖ్య 3661)

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనారోగ్యపు చివరి రోజులలో ఇలా తెలిపారు. అబూబకర్ బిన్ అబూ ఖుహాఫాను మించి ప్రజలలో ఎవరు కూడ నాకు ప్రాణ పరంగా, ఆర్థిక పరంగా సహాయాన్ని అందించలేదు. ఒకవేళ నేను ప్రజలలో ఎవరినైన నా మిత్రుడిగా చేసుకోదలచినచో తప్పకుండా అబూబకర్ రజినే మిత్రుడిగా చేసుకునేవాడిని. కాని ఇస్లామీయ మిత్రుత్వం అన్నిటి కంటే గొప్పది. ఈ మస్జిద్‌కు చెందిన కిటికీలన్నింటిని నా తరుపున మూసి వేయండి. కాని అబూబకర్ కిటికీని తెరిచే ఉంచండి. (సహి బుఖారి, కితాబు స్వలాత్, బాబుల్ ఖౌఖతు వల్ మమర్ ఫిల్ మస్జిద్, కథనము సంఖ్య 467) ఇది బుఖారికి చెందిన కథనము.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అబూబకర్ మాలో ఒకరు, నేను వారిలో ఒకరిని. అబూబకర్ ఇహపరలోకాలలో నా సోదరుడు. (కంజూలుల్ ఆమాల్, సంపుటి 6, భాగం 11, పుట 248, ఫజలు అబూబకు అసిద్దీఖ్ రజియల్లాహ్ అన్హు హదీస్ సంఖ్య 32547, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2004)

సునన్ తిర్మిజీకి చెందిన కథనము ఇలా గలదు. హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలను గూర్చి ఇలా తెలిపారు. వీరు ఇరువురు స్వర్గనివాసులకు నాయకులు. స్వర్గవాసులలో వయస్సురీత్యా పెద్దవారికి మరియు చివరి వారికి కూడ. ప్రవక్తలకు, సందేశహరులను మినహాయించి. ఓ అలీ వారికి ఈ విషయాన్ని తెలుపకుము. (సునన్ తిర్మిజి, అబ్వాబుల్ మనాకిబ్ బాబ్ మనాకిబ్ అబూబకర్ కథనము 3664)

కథకుడు ఇలా తెలిపాడు. హుజూర్ (స) ఈ విషయాన్ని తెల్పుచున్న తరుణంలో ఈ విషయాన్ని తెలుపకూడదని హజ్రత్ అలీ రజిను అడ్డుకున్నారు.

హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముహాజిర్ మరియు అన్సార్‌లకు చెందిన తమ అనుచరుల వద్దకు వచ్చారు. వారు కూర్చొని ఉన్నారు. హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలు కూడ అక్కడే ఉన్నారు. హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలు కాకుండా మరెవరు కూడ వారిలో తమ చూపును హుజూర్ (స) వైపు మళ్ళించేవారు కాదు. వారు ఇరువురు హుజూర్ (స) వైపు చూసేవారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారి వైపు చూసేవారు. వారు ఇరువురు హుజూర్ (స)ను చూసి చిరునవ్వు చిందించేవారు. హుజూర్ (స) కూడ ఆ ఇరువురిని చూసి చిరునవ్వు నవ్వేవారు. (సునన్ తిర్మిజి, అబ్వాబుల్ మనాకిబ్ బాబ్ మనాకిబ్ అబూబకర్ , కథనము 3668)

హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్ల హజ్రత్ అబూబకర్ రజితో ఇలా అన్నారు. నీవు స్వర్గపు చెలిమ వద్ద నాకు తోడుంటావు. గుహలో కూడ తోడున్నావు. (సునన్ తిర్మిజి, అబ్వాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబుల్ అబూబకర్ కథనం 3670)

హజ్రత్ జుబైర్ బిన్ ముఅథమ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఒక మహిళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చింది. హుజూర్ (స) తో ఏదో విషయంను గూర్చి విన్నవించుకున్నది. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆమే కోసం ఏదో ఉపదేశాన్ని తెలిపారు. అప్పుడు ఆ మహిళ మరల ఇలా విన్నవించుకున్నది. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! ఒకవేళ మీరు నాకు కనిపించనిచో నేను ఏమి చేయాలి?. అనగా మీరు మృతి చెందినచో, మృతి చెందిన తరువాత నాకు ఏదైన అవసరం వచ్చినచో ఏమి చేయాలి?. అందుకు హుజూర్ (స) ఒకవేళ నేను లేకపోయినచో నీవు అబూబకర్ వద్దకు వెళ్ళుము అని అన్నారు. (సునన్ తిర్మిజి, అబ్వాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబ్ అబూబకర్ రజి. కథనము 3676) వారు నీకు కావలసిన వాటిని సమకూర్చుతారు.

హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకరోజు బయటికి వచ్చారు. మస్జిద్‌లోకి ప్రవేశించారు. హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజి ఇరువురు హుజూర్ (స)కు ఒకరు కుడివైపు, మరొకరు ఎడమవైపు ఉన్నారు. హుజూర్ (స) వారి ఇరువురి చేతులను పట్టుకొని ఉన్నారు. ఈ సందర్భములో ఇలా అన్నారు. ప్రళయదినమున కూడ మనం ఈ విధముగానే లేపబడుతాము. (సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబ్ అబూబకర్ . హదీస్ 3669)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హంతబ్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలను చూసి ఇలా అన్నారు. వీరు ఇరువురు రెండు కన్నులు మరియు రెండు చెవులను పోలినవారు. అనగా నాకు అత్యంత సన్నిహితులు. (సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబ్ అబూబకర్ రజి, హదీస్ 3671)

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రి రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ప్రతి ప్రవక్తకు ఆకాశవాసులలో ఇద్దరు మంత్రులుంటారు, భూమండలవాసులలో ఇద్దరు మంత్రులుంటారు. ఆకాశ వాసులలో జిబ్రాయీల్ మరియు మీకాయిలులూ నాకు మంత్రులైతే, భూమండల వాసులలో అబూబకర్ మరియు ఉమర్‌లు. (సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబ్ అబూబకర్ సిద్దీఖ్, హదీస్ 3680)

మరల వారి రజికు స్వర్గపు శుభవార్తను ఇవ్వడం జరిగింది. సయీద్ బిన్ ముసయ్యిబ్ ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ అబూమూసా అష్రీ రజి నాతో ఇలా అన్నారు. వారు తమ ఇంట్లో వజూ చేసుకున్నారు. మరల బయటికి వచ్చారు. ఇలా అన్నారు. నేను ఈ రోజు మొత్తం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తో పాటు ఉంటాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట ఉంటాను. అనగా వారు రజి ఆ రోజును హుజూర్ (స)కు సేవచేయడానికి కేటాయించారు. మరల వారు ఇలా తెలిపారు. వారు మస్జిద్‌క వచ్చారు, ఆపై వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందుకు ప్రజలు హుజూర్ (స) బయటికివెళ్ళారు, అటువైపుగా వెళ్ళారు అని సమాధానం ఇచ్చారు. మరల ఇలా తెలిపారు. నేను కూడ అటువైపు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం వెళ్ళాను. అలా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి అడుగుతూ అడుగుతూ చివరికి నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం (మస్జిద్ ఖుబాకు సమీపంలో ఉన్నటు వంటి ఒక బావి) ఉన్నటు వంటి బయిరే అరీస్ కు చేరుకున్నాను. నేను గుమ్మం వద్దనే కూర్చొని ఉన్నాను. ఆ తోట గుమ్మం ఖర్జూర కొమ్మలతో చేయబడింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలకృత్యాలను తీర్చుకొని బయటికి వచ్చారు. ఆపై హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వజూ చేసుకున్నారు. అప్పుడు నేను లేచి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోవడానికి ముందుకు కదిలాను. అప్పటికే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బయిరే అరీస్ అనే బావి గోడపై కూర్చొని ఉన్నారు. దాని గోడ మధ్యలో కూర్చున్నారు. తమ మోకాళ్ళవరకు కాళ్ళు కనిపిస్తున్నాయి. ఆ రెండు కాళ్ళను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బావిలోకి వేసి ఊపుతున్నారు. అనగా తమ రెండు కాళ్ళను బావిలోకి వ్రేలాడదీశారు. నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంలు తెలిపాను. ఈ రోజు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గుమ్మం కాపలాదారుడిగా ఉంటాను అని విన్నవించుకున్నాను. ఆ తరువాత తిరిగి వచ్చి మరల గుమ్మం వద్దనే కూర్చొని ఉన్నాను. అంతలోనే హజ్రత్ అబూబకర్ రజి వచ్చి తలుపును నెట్టారు. ఎవరు? అని నేను అడిగాను. అందుకు వారు అబూబకర్ అని అన్నారు. అప్పుడు నేను కొంత సమయం ఎదురు చూడండి అని అన్నాను. నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూబకర్ అనుమతిని కోరుచున్నారు అని తెలిపాను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అనుమతించండి. స్వర్గపు శుభవార్తను అందించుము అని అన్నారు. నేను మరల తిరిగి గుమ్మం వద్దకు చేరుకొని హజ్రత్ అబూబకర్ రజితో లోనికి రండి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీకు స్వర్గపు శుభవార్తను కూడ ఇచ్చారు అని తెలిపాను. హజ్రత్ అబూబకర్ రజి తోటలోకి వచ్చారు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుడి ప్రక్కన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు బావిగోడపై కూర్చున్నారు. వారు కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వలే తమ కాళ్ళను బావిలోకి వేసి ఊపుతున్నారు. వారు రజి కాళ్ళు కూడ మోకాళ్ళ వరకు కనిపిస్తూనే ఉన్నాయి. నేను మరల గుమ్మం వద్దకు వచ్చి కూర్చున్నాను. వజూ చేసుకొని వచ్చినాతో కూర్చోవడానికి నేను నా సోదరుడిని వదిలి వచ్చాను. నేను మనస్సులో ఇలా ఆలోచించాను. ఒకవేళ అల్లాహ్ తాలా ఫలాన సోదరుడికి మంచిచేయదలచినచో వారి దృష్టిలో వారి సోదరుడున్నాడు. అల్లాహ్ తాలా అతనిని కూడ తీసుకవచ్చును. అంతలోనే మరొకరు తలుపును కొట్టసాగాడు. అందుకు నేను మీరు ఎవరు? అని అడిగాను. అటు నుండి ఉమర్ బిన్ ఖత్తాబ్ అని సమాధానం వచ్చింది. అప్పుడు నేను కొంత సమయం ఎదురు చూడండి అని అన్నాను. మరల నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని హుజూర్ (స)కు సలాంలు తెలిపాను. ఆపై ఉమర్ బిన్ ఖత్తాబ్ వచ్చారు అనుమతిని కోరుచున్నారు అని విన్నవించుకున్నాను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి కూడ అనుమతినివ్వుము, వారికి కూడ స్వర్గపు శుభవార్తను అందించుము అని అన్నారు. నేను తిరిగి వెళ్ళాను, మీకు అనుమతి లభించింది పైగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మీకు స్వర్గపు శుభవార్తను ఇచ్చారు అని తెలిపారు. వారు కూడ వచ్చారు బావిగోడపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎడమవైపు కూర్చున్నారు. వారు కూడ తమ కాళ్ళను బావిలోకి వేసి ఊపుతాన్నారు. నేను మరల గుమ్మం వద్దకు వచ్చి కూర్చున్నాను. ఆపై ఒకవేళ అల్లాహ్ తాలా ఫలాన వ్యక్తికి మంచి చేయదలచుకున్నచో అతనిని కూడ తీసుకవచ్చును అని అనుకున్నాను. అంతలోనే తలుపు చప్పుడు వినిపించింది. అప్పుడు నేను మీరు ఎవరు? అని అడిగాను. అందుకు వారు ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ అని సమాధానం ఇచ్చారు. అప్పుడు నేను కొంత సమయం ఎదురు చూడండి అని తెలిపాను. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారాన్ని అందించాను. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు వారికి కూడ అనుమతినివ్వుము. ఆపై వారికి స్వర్గపు శుభవార్తను అందించుము అని అన్నారు. మరల హజ్రత్ ఉస్మాన్ రజిను గూర్చి

హుజూర్ (స) ఇలా అన్నారు. ఒక పెద్ద కష్టం ఎదరైనప్పటికి కూడ వారికిస్వర్గపు శుభవార్తను అందించుము అని అన్నారు. నేను మరల గుమ్మం వద్దకు చేరుకొని వారితో మీకు అనుమతి లభించింది, రండి అని అన్నాను. అపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీకు చాలా పెద్ద కష్టం వచ్చినా కూడ మీకు స్వర్గం లభిస్తుందని శుభవార్తను అందించారు అని తెలిపాను. వారు కూడ తోటలోకి చేరుకొని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చున్న చోట చోటు లేనందున హుజూర్ సుల్లల్లాహు అలైహి వసల్లం కు ఎదురుగా ఆ బావి గోడపైనే కూర్చున్నారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్, అస్‌హాబున్నబి (స), బాబ్ ఖౌలున్నబియు సల్లల్లాహు అలైహి వసల్లం లౌ కుంతు ముత్తఖిజన్ ఖలీలన్ హదీస్ 3674) (ఫ్రాంగ్ సీరత్ పుట 70, జవార్ అకాడమీ కరాచి 2003)

హజ్రత్ అనస్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ పర్వతంపై ఉన్నారు. హుజూర్ (స) కు తోడుగా హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ఉస్మాన్ రజిలు కూడ ఉన్నారు. ఆ సమయంలో ఆ పర్వతం కదలసాగింది. హుజూర్ (స) ఇలా అన్నారు. ఓ ఉహద్! నిలకడగా ఉండుము. బహుశా నా దృష్టిలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కాలును ఆ పర్వతంపై కొట్టారు అని అనుకుంటాను. ఎందుకనగా నీపై ఒక ప్రవక్త, ఒక సత్యవంతుడు, ఇద్దరు అమరులు తప్ప మరెవరు లేరు.

(సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ మనాఖిబ్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి హదీస్ 3699)

హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి ఇలా ఉల్లేఖించారు. నేను 9 మందిని గూర్చి వారికి స్వర్గం లభిస్తుందని సాక్ష్యమిస్తాను. ఒకవేళ పదవ వ్యక్తిని గూర్చి తెల్పిన కూడ ఎలాంటి తప్పు అనబడదు. అందుకు వారు ఎలా? అని అడిగారు. అందుకు వారు మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటుగా హిరా పర్వతంపై ఉన్నాము. అది కదలసాగింది. మొదటి కథనము బుఖారికి చెందినది. ఈ కథనము తిర్మిజీకి చెందినది. ఈ కథనములో హిరా పర్వతంను గూర్చి గలదు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఓ హిరా! కదలకుండా ఉండుము. నిశ్చయముగా నీపై ఒక ప్రవక్త లేదా ఒక సత్యవంతుడు లేదా అమరుడు ఉన్నాడు అని అన్నారు. మరొకరు ఆ పది మంది స్వర్గ శుభవార్తను పొందినవారు ఎవరు? అని అడిగారు. హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, అబూబకర్ రజి, ఉమర్ రజి, ఉస్మాన్‌రజి, అలీ రజి, తల్హా రజి, జుబైర్ రజి, సఅద్ రజి అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్. అప్పుడు ఆ పదవ వ్యక్తి ఎవరు? అని అడిగారు. అందుకు సయీద్ బిన్ జైద్ రజి నేనే అని సమాధానం ఇచ్చారు. (సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబ్ సయీద్ బిన్ జైద్ హదీస్ 3757)(ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 478, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2003)

ఇక్కడ స్పష్టముగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఈ కథనములో అత్యంత ప్రముఖులైన వారి అనుచరులు పేర్లను ప్రస్తావించడం జరిగింది. వారికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ జీవితంలోనే స్వర్గపు శుభవార్తను అందించారు. వీరు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వసల్లం గారి పర్యవేక్షకులు. మరియు సలహాదారులు కూడ. వీరినే సీరత్ లో అష్రముభష్షిరహ్ అనే పేరుతో పిలుస్తారు. అనగా స్వర్గపు శుభవార్తను పొందిన పది మంది అని అర్థం. కాని ఇక్కడ మరొక విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కేవలం ఈ పది మందికే స్వర్గపు శుభవార్తను అందించలేదు. వీరు కాకుండా ఇంకా అనేక మంది అనుచరులు కూడ ఉన్నారు. వారిలో అనేక మంది అనుచరులు, అనుచరురాల్లు ఉన్నారు. వారికి కూడ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వర్గపు శుభవార్తను అందించారు.

కావున ఈ పది మందియే గాకుండా సుమారు మరో 50 అనుచరులు మరియు అనుచరురాల్ల పేర్లుకూడ పేర్కొనబడుచున్నాయి. వీరేగాకుండా బదర్ యుద్ధంలో కూడ పాల్గొన్న 313 మంది అనుచరులను గూర్చి అదే విధముగా ఉహద్ యుద్ధంలో పాల్గొన్నవారిని గూర్చి, హుదేబియా ఒప్పందం సమయంలో బైఅత్ రిజ్వాన్‌లో పాల్గొన్న వారందరిని గూర్చి కూడ స్వర్గపు శుభవార్తను అందించడం జరిగింది.

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. మీలో ఈ రోజు ఎవరు ఉపవాసంను పాటించారు? అని అడిగారు. హజ్రత్ అబూబకర్ రజి నేను అని సమాధానం ఇచ్చారు. ఈ రోజు మీలో ఎవరు జనాజతో పాటు వెళ్ళారు? అని మరల అడిగారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి నేను అని మరల సమాధానం ఇచ్చారు. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ రోజు మీలో ఎవరు ఒక నిస్సహాయునికి భోజనాన్ని తినిపించారు? అని అడిగారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు నేను అని సమాధానం ఇచ్చారు. మరల హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంలీ రోజు మీలో ఎవరు ఫలాన రోగిని పరామర్శించారు? అని అడిగారు. అందుకు కూడ హజ్రత్ అబూబకర్ రజి నేను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంఇలా అన్నారు. ఎవరిలోనైతే ఇవన్ని సత్కార్యపు లక్షణాలు ఏకమై ఉన్నాయో అతడు స్వర్గములో ప్రవేశించును. (సహి ముస్లిం, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబు, బాబ్ మన్ ఫజాయిలుల్ అబూబకర్ రజి హదీస్ 4386, అనువాదం ఉర్దూ ప్రచురణ కర్త నూర్ ఫౌండెషన్ సంపుటి 13, పుట 7) ఇది సహి ముస్లింకు చెందిన కథనము.

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. జిబ్రాయిల్ నా వద్దకు వచ్చాడు. అతడు నా చేతిని పట్టుకున్నాడు. నాకు స్వర్గపు ద్వారాన్ని చూపాడు. ఆ ద్వారం గుండా నా సమాజం ప్రవేశిస్తున్నది. హజ్రత్ అబూబకర్ రజి ఇలా విన్నవించుకున్నారు. బహుశా నేను కూడ మీతో ఉన్నచో ఎంత బాగుండేది నేను కూడ ఆ దృశ్యాలను చూసేవాడిని కదా!. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. ఓ అబూబకర్! నీ నా సమాజంలోనే అందరి కంటే ముందుగా స్వర్గంలోకి ప్రవేశించే వ్యక్తివి. (కంజూలుల్ ఆమాల్, సంపూటి 6, భాగం 11, పుట 544, ఫజులుల్ అబ్బాబతు సద్దీఖ్ రజి హదీస్ సంఖ్య 32551, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2004)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఈ విషయాన్నే తెలియజేస్తూ ఇలా అన్నారు. " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఒకసారి ఒక సమావేశంలో కూర్చొని ఉన్నారు. హుజూర్ (స) చుట్టు ప్రక్కల అనుచరులు కూడ కూర్చొని ఉన్నారు. హుజూర్ (స) ప్రస్తావనను ఇలా ప్రారంభించారు. స్వర్గంలో ఇలా ఉంటుంది, అలా ఉంటుంది. మరల అక్కడి బహుమానాలను గూర్చి ప్రస్తావించారు. అల్లాహ్ తాలా హుజూర్ (స) కోసం ప్రత్యేకించినవి. (మరికొన్ని కథనాలలో మరొక అనుచరుడి పేరు కూడ ప్రస్తావించడం జరిగింది. కొన్ని కథనాలలో హజ్రత్ అబూబకర్ రజి గారి పేరు వస్తుంది) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. నీవు కూడ నాతో పాటే ఉంటావు అని నేను నమ్ముతున్నాను. పైగా ఇందుకు నేను అల్లాహ్ తాలాతో దుఆ చేస్తున్నాను అని అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయాన్ని తెలియజేయగా స్వాభావికముగా మిగిలిన అనుచరులలో కూడ మనం కోసం కూడ దుఆ చేయమని మనం కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కోరుందాము అని ఆలోచించారు. ముందుగా వారు మనం స్వర్గంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉండే భాగ్యం మనకు ఎక్కడ లభిస్తుంది అని ఆలోచించుకున్నారు. కాని హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు కొన్ని కథనాల ప్రకారం మరొక అనుచరుడు ఈ విషయాన్ని అడుగగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కోసం దుఆ చేశారు. కావున వారికి కూడ ఇప్పుడు ఒక మార్గం కనిపించసాగింది. అందుకే వారు ఇది అసాధ్యమైనది కాదు, సాధ్యమైనదే అని అర్థం చేసుకున్నారు. కావున మరొక అనుచరుడు లేచి నిలబడి ఇలా విన్నవించుకున్నాడు. ఓ రసూలుల్లాహ్ ! అల్లాహ్ తాలా స్వర్గంలో నన్ను కూడ మీతో పాటు ఉండేటట్లుగా నా కోసం కూడ దుఆ చేయండి. అందుకు హుజూర్ (స) అల్లాహ్ తాలా నిన్ను కూడ అనుగ్రహించుగాకా!. కాని ఎవరైతే ముందుగా అడిగారో వారే ముందు స్థానాన్ని పొందారు అని అన్నారు. "

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 19, పుట 427-428)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. " ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఏ వ్యక్తి అయితే ఫలాన ప్రార్థనలు అధికముగా చేయునో అతడు ఫలాన ద్వారం గుండా స్వర్గంలోకి ప్రవేశించును, ఏ వ్యక్తి అయితే ఫలాన సత్కార్యములను అధికముగా చేయునో అతడు ఫలాన ద్వారం గుండా స్వర్గములోకి ప్రవేశించును. ఆ విధముగా హుజూర్ (స) అనేక ప్రార్థనల పేర్లు ఉచ్చరించారు. ఆపై ఇలా అన్నారు. వివిధ సత్కార్యములను అధికముగా ఆచరించు వారు స్వర్గపు 7 ద్వారాల గుండా ప్రవేశించుతారు. హజ్రత్ అబూబకర్ రజి కూడ ఆ సమావేశంలోనే కూర్చొని ఉన్నారు. వారు ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ (స)! వారు ఒక్కొక్క సత్కార్యమును అధికముగా ఆచరించినందుకే వారు స్వర్గపు వివిధ ద్వారాల గుండా ప్రవేశించుతారు. కాని ఓ రసూలుల్లాహ్ (స) ! ఒకవేళ ఎవరైన ఈ ప్రార్థనలన్నింటిపై నిత్యం ఆచరించినచో వారి పట్ల ఎలా

వ్యవహరించబడును? అని అడిగారు.

అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. అతడు స్వర్గపు యొక్క ఏడు ద్వారాల గుండా ప్రవేశించబడును.ఓ అబూబకర్ రజి! నీవు కూడ వారిలో ఒకరివి అని నేను నమ్ముతున్నాను." (ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 18, పుట 624)

ఈ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్ ప్రస్తుతం నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావించి వారి జనాజ నమాజ్‌ను చదువించుతాను.

మొదటి ప్రస్తావన గౌ॥ అబ్దుల్ బాసిత్ గారిది. వీరు ఇండోనేషియా అమీర్‌గా కొనసాగేవారు. అక్టోబర్ 8వ తేదిన 71 సంవత్సరాల వయస్సులో వీరు మృతి చెందారు ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు మౌల్వీ అబ్దుల్ వాహిద్ సమాటర్ గారి కుమారులు. ఎఫ్, ఏ వరకు విద్యను అభ్యసించిన తరువాత వీరు 21 సంవత్సరాల వయస్సులో సెప్టెంబర్ 20, 1972లో జామిఅ అహ్మదియ్య రబ్వాలో ప్రవేశం పొందారు. 1981 ప్రారంభంలో జామిఅ అహ్మదియ్య రబ్వా నుండి షాహిద్ డిగ్రి ఉత్తీర్ణులైనారు. 1981లో ఒక ముబల్లిఘ్ గా తమ దేశమైన ఇండోనేషియాకు తిరిగి వెళ్ళారు. 1987నాటి మజ్లిసే ఆమిలా ఇండోనేషియా సలహా సంప్రదింపుల మేరకు థాయిలాండ్‌లో ఒక ముబల్లిఘ్ అవసరం ఉన్న దృష్ట్యా ఇండోనేషియాకు చెందిన ఒక ముబల్లిఘ్‌ను మలేషియాకు చెందిన కోలంలంపూర్‌కు చెందిన జాతీయతను పొందిన తరువాత అతనిని థాయిలాండ్‌కు పంపించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోవీరి పేరు ప్రస్తావించడం జరిగింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా ఇందుకు అనుమతిని కూడ ఇచ్చారు. అలా వీరు థాయిలాండ్‌కు వెళ్ళారు. ఆ తరువాత వారి నియామకం ఇండోనేషియాలో జరిగింది. చివరి క్షణాల వరకు వారు ఇండోనేషియాలోనే ఉన్నారు. వారి జ్ఞాపకార్థం వారి భార్యతో పాటు 3 కుమారులు మరియు 2 కుమార్తెలు ఉన్నారు.

వారి శ్రీమతి మోసూలి వాతి గారు ఈ విధముగా తెలిపారు. మృతుడు జమాఅత్ యొక్క చింతనను అధికముగా కల్గియుండేవారు. ఎల్లవేళల జమాఅత్‌కు ప్రాధాన్యతనిచ్చేవారు. ఒక భార్యగా నేను వారి జమాఅత్ సేవలు మరియు వారి శ్రద్ధను అభినందిస్తున్నాను. వారి సోదరుని కుమారుడు తాహిర్ గారు కూడ ఉన్నారు. వారు ఇలా తెలిపారు. మృతుడు కేంద్రం నుండి వచ్చిన మార్గదర్శకాలను పూర్తి స్థాయిలో ఆచరించేవారు. ఒకసారి మృతుడు ఇలా తెలిపారు. వారి కుటుంబ సభ్యులను కలవడానికి మలేషియా వెళ్ళవలసి ఉండెను. అందుకోసం విమానపు టికెట్‌ను కూడ కొనుగోలు చేశారు. మరల ఇలా తెలిపారు. బహుశా ఒక వారం తరువాత వారు మరల కలిసినప్పుడు మీరు మలేషియాకు ఎందుకు వెళ్ళలేదు? అని అడిగాను. అందుకు వారు ఈ విధముగా సమాధానం ఇచ్చారు. కేంద్రం నుండి ఒక లేఖ వచ్చింది. అది నన్ను వెళ్ళుటకు అనుమతించలేదు. అందుకే నేను మలేషియా వెళ్ళకుండా ఉండిపోయాను. టికెట్ గురించి ఆలోచించలేదు. వారితో పని చేసిన మరొక పదవిదారుడు ఇలా అన్నారు. ఎంతో ప్రేమగా, అభిమానంగా మాకు నేర్పించేవారు, నచ్చజెప్పేవారు. అమీర్ జమాఅత్ అయినా కూడ జమాఅత్ నుండి ఎన్నడు సౌకర్యాలను అడుగలేదు. జమాఅత్ నుండి లభించేవాటినే వారు సంతోషంగా స్వీకరించేవారు. సాధారణ జీవితానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చేవారు. కార్యాలయ సమయంలో వారు స్వయముగా మా వద్దకు వచ్చి కూర్చునేవారు. లేఖలను చూసి నోట్‌లు వ్రాసేవారు. ముబల్లిఘ్‌లను చాలా గౌరవించేవారు. చాలా విశ్వతమైన, వివరణాత్మకమైన విజ్ఞానాన్ని కల్గియుండేవారు. వారు ఎప్పుడు ఏ తీర్మాణం చేయాలని భావించిన మజ్లిస్ ఆమిలాను సంప్రదించేవారు. ఎంతో విధేయతతో చాలా ఉన్నతముగా ఉండేవారు. ఎంతో చక్కగా అందరిని కలిసేవారు. ప్రతి ఒక్కరితో వారు చిన్నవారైనను, పెద్దవారైనను సంతోషముగా కలిసేవారు. ఖిలాఫత్ పట్ల చాలా గౌరవం ఉండేది. ఖలీఫా గారి ఆదేశాల ముందు తమ ఆలోచనలను వదిలి వెంటనే ఆచరించాలని మాకు కూడ తెలియజేసేవారు. జమాఅత్ వ్యవస్థకు ప్రాధాన్యతను ఇచ్చేవారు. జమాఅతీ సంపదను చాలా జాగ్రతగా ఖర్చుచేసేవారు. ఎవరైన ఏ విధమైన వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినచో వారిపట్ల కఠినముగా వ్యవహరించేవారు. ఎక్కువ సమయాలలో ఇతర పనివారి కంటే ముందుగానే కార్యాలయానికి వచ్చేవారు. ఒకవేళ ఏదేని కారణంగా కార్యాలయానికి రాలేనిచో, ఆలస్యముగా వస్తున్నచో సిబ్బందికి తప్పకుండా సమాచారాన్ని ఇచ్చేవారు. ఒక విధముగా చెప్పదలచినచో వారు ఏ పనికోసమైన కార్యాలయం నుండి కొద్ది సమయానికి బయటికి వెళ్ళవలసి వచ్చినా కూడ వారు సిబ్బందికి సమాచారాన్ని ఇచ్చి బయటికి వెళ్ళేవారు. నివేదికలను ఇచ్చే సమయంలోగాని లేదా పరిశీలించు సమయంలో గాని వారు చాలా జాగ్రతగా వహించేవారు. పూర్తి స్థాయిలో అన్నింటిని చూసేవారు. ఒకవేళ వెంటనే నివేదికలు ఇవ్వవలసి వచ్చినచో రాత్రిమొత్తం కూర్చొని పనిని ముగించేవారు. అహ్మదీయులను కలవడానికి వెళ్ళినచో మా పిల్లల కోసం తప్పకుండా బహుమతులను తీసుకవచ్చేవారని అహ్మదీయులు తెలిపేవారు. ఎల్లప్పుడు ప్రేమాభిమానాలతో వ్యవహరించేవారు. ఎల్లప్పుడు ఇతరులను సంతోషంగా ఉంచేందుకు ప్రయత్నించేవారు. అమీర్ సాహెబ్ మాకోసం మరియు ఇండోనేషియా అహ్మదీయుల కొరకు ఒక ఆధ్యాత్మిక తండ్రిలాంటివారు. జమాఅత్ వ్యవస్థ మరియు సంప్రదాయాలకు చాలా ప్రాధాన్యతను ఇచ్చేవారు. ఈ ప్రత్యేకతలే ప్రతి అమీర్‌లో ఉండాలి. ఎవరినైన కోపగించినా కూడ ఎదుటివారి గౌరవాన్ని దృష్టియందుంచుకునే వారు. అంతేగాని కోపంలో ఏదిపడితే అది మాట్లాడేవారు కాదు. శిక్షించే సమయంలో వారి సంస్కరణను దృష్టియందుంచుకునేవారు. ఎవరిపట్ల శత్రుత్వాన్ని చూపేవారు కాదు. ఎలాంటి కుట్రలు ఉండేవికావు. ఎల్లప్పుడు సంస్కరణకే ప్రాధాన్యతను ఇచ్చేవారు. మరల ఇలా తెలిపారు. అనేక మంది అహ్మదీయులు ఇక్కడికి వచ్చి వారిజమాఅత్ పనులలోగాని లేదా వారి వ్యక్తిగత పనులలో గాని సలహాలు తీసుకునేవారు. వారు అసాధారణమైన కృషితో, అమితమైన అభిమానంతో ఇండోనేషియా జమాఅత్ సభ్యుల మంచి చెడులను చూసేవారు. గత ఒక సంవత్సరంగా అనారోగ్యానికి గురైనారు. తమ అనారోగ్య సమయంలో కూడ వారు రోజువారి కార్యక్రమాలలో, సమావేశాలలో, సంప్రదింపులలో, పర్యటనలో పాల్గొని జమాఅత్ కార్యక్రమాలను నిర్వహించేవారు. అందులో ఎలాంటి లోటును రానిచ్చేవారు కాదు.

ఇండోనేషన్ డెస్క్ ఇంచార్జ్‌గా లండన్‌లో ఉంటున్న మహ్మూద్ వర్ది గారు ఇలా తెలిపారు. వారి స్వాభావిక కొన్ని లక్షణాలు చాలా కొట్టొచ్చినట్లు కనిపించేవి. వాటిలో అన్నింటిని మించివారికి ఉన్నటు వంటి విజ్ఞానం. చాలా విజ్ఞానం కల్గియున్న మిత్రులు. ఎల్లప్పుడు విద్యను నేర్చుకొనుటకు ప్రయత్నించేవారు. అనేక అంశాలపై చాలా విశ్వత పరిజ్ఞానం ఉన్నది. ఏ అంశంపై చర్చ జరిగిన వారు ఆ అంశంపై సంతృప్తి కల్గించు స్థాయిలో ఉపన్యసించేవారు. జమాఅత్ పుస్తకాల పట్ల ఉన్న పరిజ్ఞానంతో పాటు ఇతన జనరల్ నాలేడ్జ్ కూడ వారిక ఎక్కువగా ఉండేది. క్రమం తప్పకుండా వార్తపత్రికలను చదివేవారు. ఇండోనేషియాకు చెందినవైన లేక ఆంగ్ల పత్రికకు చెందినవైన జాతీయ అంతర్జాతీయ్య స్థాయిలోని వార్తలను చదివేవారు. ఉపన్యసించినచో చాలా ఎక్కువ సమయాన్ని తీసుకునేవారు కాదు. ఎప్పుడు సంక్షిప్తముగా, సంపూర్ణమైన విధానంలో ప్రసంగించేవారు. ఉపన్యాసాలలో తమ విషయాన్ని వారు సాధారణ పదాలలో తెలియజేసేవారు. ఎలాంటి వారైన వారు చెప్పే విషయాన్ని సులభముగా అర్థం చేసుకునేవారు. మరల ఇలా తెలిపారు. రోజు ధరించే వస్త్రాలు కూడ చాలా సాధారణంగా ఉండేవి. అయినా కూడ పద్ధతిగా వ్యవహరించేవారు. ఎలాంటి ఇబ్బందికి గాని, కల్పనకు గాని గురి అయ్యేవారు కాదు. ప్రతి ఒక్కరు వారితో కలిసి మెలసి కూర్చొని నిర్మొహమాటంగా మాట్లాడేవారు. కాని అందరు వారిని గౌరవించేవారు, వారి మర్యాదను కాపాడేవారు. అన్నింటిని దృష్టిలో ఉంచుకొని మాట్లాడేవారు.

ఫజ్లే ఉమర్ ఫారూఖీ గారు, అక్కడి మురబ్బీ సిల్‌సిలా మరియు జామిఅలో ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్నారు. వారు ఇలా తెలిపారు. నేను బాల్యం నుండి అమీర్‌గారిని చూస్తున్నాను. ఇండోనేషియా జమాఅత్ కష్టకాలంలో ఉన్నప్పుడు వారు చాలా కృషి చేసి, సహనంతో, ఓర్పుతో జమాఅత్ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. అందరు కలిసి సహనంతో దుఆలు చేయాలని సూచించేవారు. వారు ఎప్పుడు దుఆ చేసినా చాలా భక్తితోశ్రద్ధతో దుఆలు చేసేవారు. ఎప్పుడు కూడ సమయానికి మస్జిద్‌కు వచ్చేవారు. వాఖ్ఫీనుల పట్ల చాలా శ్రద్ధను కనబర్చేవారు. ఎప్పుడైన ఒక క్రొత్త మురబ్బి మైదానంలోకి వెళ్ళుచున్నచో వారు తప్పకుండా తమ వైపు నుండి ఆ మురబ్బికి ఏదైన బహుమానాన్ని ఇచ్చి పంపించేవారు.

సైఫుల్లాహ్ ముబారక్ గారు ఇలా తెలిపారు. వీరు కూడ జామిఅలో


**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

పనిచేసేవారు. మౌలాన అబ్దుల్ బాసిత్ గారు జీవిత సమర్పితుల కొరకు ఒక గొప్ప ఆదర్శవంతులు. జమాఅత్ యొక్క ప్రతి కార్యక్రమములో పాల్గొనేవారు. ప్రతి ఒక్కరితో సున్నితముగా, గౌరవంగా మాట్లాడేవారు. ఏ సమావేశంలోనైన వారు కూర్చున్నచో అట్టి సమావేశానికి అందం వచ్చేది. చిరునవ్వు చిందించేవారు, మేము ఇండోనేషియా జామిఆలో చదువుచున్నప్పుడు మఘ్రిబ్ నమాజ్ తరువాత మాతో పాటు కూర్చునేవారు. పరిస్థితులను గూర్చి అడిగి తెలుసుకునేవారు, చిన్న చిన్న విషయాలను గూర్చి చర్చించేవారు.

మరల నూరొద్దీన్ సాహెబ్ మురబ్బి సిల్సిలా ఇలా వ్రాసారు: “వారు ఎల్లప్పుడు తమ ఆదర్శాన్ని ప్రదర్శించే అమీర్ గారు. వారు ఇలా తెలిపారు. 2018లో మా మస్జిద్‌కు శంఖుస్థాపన జరిగింది. అప్పట్లో మా వద్ద 6కోట్ల రూపాయలున్నాయి. ఇండోనేషియన్ కరెన్సీ విలువ చాలా తక్కువగా ఉన్నది. కోట్లలో మరియు బిలియన్స్‌లలో సంభాషణలు జరుగుతుంటాయి. అందువలన వారు ఇలా తెలిపారు. ఆరు కోట్ల నగదు ఉన్నది. కాని మస్జిద్ నిర్మాణం కోసం ఒకటిన్నర అరబ్ నగదు కావాలి. అమీర్ గారు నచ్చజెప్పుతూ ఇలా అన్నారు. మస్జిద్ నిర్మాణం చేపట్టుటకు ఎంత పెద్ద మొత్తంలో బడ్జేట్ సమకూరుతుందో దానితోనే మస్జిద్ నిర్మాణాన్ని చేపట్టుదాము. ఆ తరువాత మనం అల్లాహ్ తాలా సహాయపు దృశ్యాన్ని చూద్దాం. ఒకవేళ ఒకటిన్నర అరబ్ ఇండోనేషియన్ నగదు కావలసి యున్నచో అందుకు భయపడవలసిన పని లేదు. మీ వద్ద ఆరు కోట్ల నగదు ఉన్నది కావున మీరు పనిని ప్రారంభించండి. 1/10 వంతు కూడ నగదు లేకుండెను. కేవలం 3 శాతం లేదా 4 శాతం నగదు మాత్రమే ఉన్నది. ఈ విధముగా నచ్చజెప్పిన తరువాత ఇలా అన్నారు. అమీర్ గారు తమ పర్సులోనుండి మొత్తం నగదును తీసి మస్జిద్ నిర్మాణం కోసం మాకు ఇచ్చారు. అప్పటి నుండి జమాఅత్ సభ్యులు కూడ తమ స్తోమను మించి ముందుకు వచ్చి త్యాగాలు చేయుటకు ఉత్సాహాన్ని చూపారు. కేవలం రెండు సంవత్సరాల కాలంలోనే మస్జిద్ నిర్మాణం 80% పూర్తి గావించబడింది. ఆ తరువాత ఈ పెండమెటిక్ కాలం వచ్చింది. ప్రజలు ఆదాయం తగ్గిపోయింది. అందువలన మస్జిద్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. మరల ఇలా తెలిపారు. మరల మేము వారి వద్దకు చేరుకున్నాము. మస్జిద్ నిర్మాణం పూర్తి చేయాలనుకుంటున్నాము. అందువలన సుమారుగా 15 కోట్ల రూపాయలు కావలసియున్నది. లేదా 150 మిలియన్‌ల నగదు అవసరం ఉన్నది. కేంద్రం మాకు సహాయం చేస్తుందని మేము ఆశించాము. కాని అమీర్ సాహెబ్ కేంద్రం సహాయం చేయదు అని చెప్పారు. మీరు ఎవరిని అడుగకుండానే ఈ నగదును మీరే ప్రోగు చేసుకోగలరు. ఆ తరువాత అమీర్ గారు మీ వద్ద ఎంత మంది అహ్మదీయులున్నారు? అని అడిగారు. అందుకు నేను 160 మంది అహ్మదీయులని చెప్పాను. ఈ సమాధానం విని అమీర్ గారు ఎంతో నిశ్చలముగా చిరునవ్వు చిందిస్తూ ఇలా అన్నారు. మీరు ప్రతి ఒక్కరిని 10 మిలియన్ల ఇండోనేషియన్ కరెన్సీని చెల్లించమని అడుగండి. పౌండు ప్రకారంగా 100 గాని 125 ఫౌండ్లుగాని అవుతుంది. అప్పుడు మీకు కావలసిన నగదు పూర్తి అవుతుంది. మరల ఇలా తెలిపారు. అంత తేలికగా పూర్తి అవుతుందని మేము ముందుగా నమ్మలేదు. కాని మేము ఆ హితోపదేశం ప్రకారంగా నడుచుకోగా అల్లాహ్ తాలా ప్రజల మనస్సులో ఒక అభిమానాన్ని మరియు ఉత్సాహాన్ని నింపాడు. వారు తమ అధిక ధనమును మస్జిద్ నిర్మాణం కోసం ఖర్చు చేశారు. అమీర్ సాహెబ్ కూడ తమ వంతుగా చాలా పెద్ద మొత్తంలో నగదును సమకూర్చారు. అలా మూడు సంవత్సరాల వ్యవధిలో ఫిబ్రవరిలో ఈ మస్జిద్ పూర్తి గావించబడింది.

మరల వారు కేవలం తమవారితోనే గాకుండా అన్యులతో కూడ సంప్రదింపులు జరిపేవారు. లుఖ్మాన్ హకీం సైపుద్దాన్ గారు మాజి ధార్మిక అంశాల వ్యవహార శాఖ మంత్రి (వీరు అహ్మదీయులు కారు) ఇలా అన్నారు. మృతుడిని జాతీయ స్థాయికి చెందిన ఒక ప్రముఖ వ్యక్తిగా భావిస్తుంటాము. వారు ఎల్లప్పుడు మానవత్వాన్ని దృష్టియందుంచుకుంటారు. వారు ఎక్కడికి వెళ్ళిన కూడ మానవ జాతిని ఏ విధముగా గౌరవించాలి. పరస్పరం ఏ విధముగా ఒకరినొకరు మంచి చెడులను చూసుకోవాలి. ఓర్పు పట్టాలి అనే అంశాలపై శ్రద్ధను చూపించేవారు. మరల ఇలా అన్నారు. నా దృష్టిలో వీటినన్నింటిని మనం పాటించాలి. ఇది కేవలం అహ్మదీయుల బాధ్యతకాదు. ఇండోనేషియన్ ప్రజలందరి బాధ్యత. మనం వారి అడుగుజాడలో నడవాలి. వారు మనకు చేసిన హితోపదేశాలను మనం అనుసరించాలి. మన మధ్యలో ఉన్నటు వంటి విభేదాలన్నింటిని, పరస్పరం విద్వేషాలను సృష్టించునట్టి, మానవ జాతి విలువలను పడేయునట్టి ప్రతి దాని నుండి మనం దూరంగా ఉండాలి.

ఇండోనేషియాలో త్యూనిస్ రాయబారి జుహైరి గారు ఇలా వ్రాసారు. నేను అమీర్ సాహెబ్ గారి నుండి మనం ఏ విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ (స) కుటుంబ సభ్యులతో మరియు సమాజపు ధర్మపండితులను అభిమానించాలి, ఏ విధముగా ఆయా ఉన్నత విద్యకు అనుగుణముగా నడుచుకోవాలి అనే విషయాన్ని నేర్చుకున్నాను. నిజానికి అహ్మదీయులపై చాలా దౌర్జన్యం జరిగింది. దూషించబడ్డారు. ఇండోనేషియాలో కూడ చాలా దౌర్జన్యం చేశారు. వారు ఎంతో ధైర్యముగా అక్కడి ఉన్నందున ఆ కాలాన్ని గడించారు. ఎంతో గొప్ప అహ్మదీయులను కాపాడినారు. మరల వారు ఇలా వ్రాసారు: నిజానికి అహ్మదీయులపై దౌర్జన్యం చేసినప్పటికి, దూషించినప్పటికి అన్యాయముగా వ్యవహరించినా కూడ అమీర్ గారు ఏ పరిస్థితులోనైన మనం వినయ, విధేయతలతో స్వచ్ఛతతో ధర్మానికి, దేశానికి, సమాజానికి మానవ సేవ అందించాలని అనేది చూపించారు. ఎందుకనగా ప్రపంచ అహ్మదీయులందరి నినాదం అందరిని ప్రేమించు – ఎవ్వరిని ద్వేషించకు. ఈ నినాదమే అమీర్ సాహెబ్ అల్లాహ్ యొక్క అభిమానుడని, విద్యావేత్తయని, సాధారణ స్వభావం గలవారని, ఉన్నత సుగుణాలు గలవారిని సాక్ష్యమిస్తుంది.

మరల జాతీయ స్థాయిలో ఒక సంస్థను నడిపిస్తున్న వ్యవస్థపకురాలు నియా షర్ఫొద్దీన్ గారు ఇలా వ్రాసారు: అమీర్ మాట్లాడే విధానం, చాలా ప్రభావితం చేస్తుంది. నిజానికి వారు చాలా మర్యాదగా, సున్నితముగా మాట్లాడుతారు. అయినా కూడ వాటిలో దేశభక్తి భావాలు చాలా స్పష్టముగా కనిపిస్తుంటాయి. నిజానికి వారి మాటల నుండి అందరిని ప్రేమించుము –ఎవ్వరిని ద్వేషించకుము అనే నినాదం వెలువడుతుంది. మృతుడు చాలా మంచివాడని మేము సాక్ష్యమిస్తున్నాము. ఎల్లప్పుడు విశ్వాసం, మరియు ప్రతి ఒక్కరితో ప్రేమపూర్వకముగా మాట్లాడే గొప్ప నాయకులు వారు.

మెహ్‌రారొజ్జీన్ షాహిద్ గారు ఇలా వ్రాసారు: వారు అమీర్ గా కొనసాగుచున్నప్పుడు ఇండోనేషియాలోని అహ్మదియ్య జమాఅత్ చాలా వ్యతిరేకతను ఎదుర్కొన్నది. ఇండోనేషియాలోని అనేక ప్రాంతాలలో అహ్మదీయులపై ఎన్నో దాడులు జరిగాయి. వారు ఎంతో ధైర్యముగా, శాంతియుతముగా వాటిని ఎదుర్కొన్నారు. ప్రభుత్వాధికారులు కూడ వారిని గౌరవించేవారు. ఇది వారి సత్సంబంధాల వలన సాధ్యమైనది.

ఇండోనేషియా జామిఅ అహ్మదియ్య ప్రిన్సిఫల్ మఅసూమ్ గారు ఇలా వ్రాసారు. అమీర్ సాహెబ్ ఖిలాఫత్ యొక్క విధేయులు. పొరుగు వారైనందున అధికముగా వారు నాతో కలిసి మస్జిద్‌కు వెళ్ళేవారు. వారు ఎప్పుడు పర్యటనకు వెళ్ళిన కూడ నేను ఫలాన జమాఅత్ పర్యటనకు వెళ్ళుచున్నాను అని చెప్పేవారు. అంతేగాకుండా మీరు కూడ వెళ్ళిరండి అని నాతో అనేవారు. జామిఅ అహ్మదియ్య పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబర్చేవారు. జామిఅ అహ్మదియ్య బోర్డ్ సభ్యులుగా వారు విద్యార్థులను ఇంటర్వ్యూ చేసేవారు. ఆ సమయంలో వారు ఎల్లప్పుడు మీరు ముబల్లిఘ్‌లు కావలసిన వారు, కావున మీరు జమాఅత్ సభ్యుల కోసం ఎల్లప్పుడు ఆదర్శముగా నిలవడానికి ప్రయత్నించాలి. పైగా నాకు కూడ సూచనలు ఇచ్చేవారు. ప్రతి ఒక్కరిని గూర్చి వ్యక్తిగతంగా ఫలాన విద్యార్థిలో ఈ బలహీనత ఉన్నది, కావున దానిని పూరించుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నించండి అని తెలిపేవారు. జామిఅ విద్యార్థుల పట్ల ప్రత్యేక ఆసక్తిని కనబర్చేవారు.

ఇర్షాద్ ముల్‌హీ గారు అమెరికాలో మురబ్బి సిల్‌సిలగా సేవలందిస్తున్నారు. వారు ఇలా వ్రాసారు: నేను జామిఅలో బాసిత్ గారి సహవిద్యార్థిని మరియు ఒకే

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| అహ్‌దీస్ బోధనలు | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

గదిలో ఉండేవారము. వారిని చాల దగ్గరి నుండి చూసే అవకాశం నాకు లభించింది. చాలా చురుకైన, తెలివైన మేథావులు. సంతోష స్వభావం గలవారు, కలిసి మెలసి ఉండేవారు, చిరునవ్వు చిందించే ముఖము గలవారు. బ్యాట్‌మెంటన్‌ను చాలా బాగా ఆడేవారు. రబ్వాలో ఎప్పుడు గెలిచేవారు. వారు ఇలా తెలిపారు. వారు నాతో ఇలా అన్నారు. వారు ఇండోనేషియా నుండి రబ్వాకు జామిఅలో వస్తుండగాఆ రోజులలో వారిని ఏదో కంపెని వారు వారికి ఒక క్రీడాకారునిగా మంచి అవకాశాన్ని కల్పించారు. అప్పుడు వారి తండ్రిగారైన మౌలాన అబ్దుల్ వాహిద్ గారికి అబ్దుల్ బాసిత్ ఈ అవకాశాన్ని చూసి జామిఅ వెళ్ళడం ఎక్కడ మానివేస్తాడో అని చింతన మొదలైనది. మరల ఇలా తెలిపారు. ఎప్పుడైతే వారు తమ తండ్రిగారి చింతనను చూశారో వారు తమ తండ్రిగారికి నమ్మకాన్ని కల్పించారు. అంతేగాకా ప్రాపంచిక ప్రయోజనాల కోసం ధార్మికతను వీడను అని వాగ్దానం కూడ చేశారు. అలా వారు చాలా పెద్ద ఆర్థిక ప్రయోజనాన్ని చేకూర్చునట్టి అవకాశాన్ని వీడుకున్నారు. వారి జీవితం మొత్తం వారు ధర్మానికి ప్రాపంచికతపై ప్రాధాన్యతనించారు మరియు తమ వాగ్దానాన్ని నెరవేర్చినారు అనడానికి ఒక సాక్ష్యం. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానం గలవారు. అంకిత స్వభావం గలవారు, ప్రాణాలు అర్పించుటకు సిద్ధముగా ఉండేవారు. విద్యార్థి దశ నుండే వారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మాహుల్లాహ్ తాలా గారికి చాలా సన్నిహితంగా ఉండేవారు. మరల ఇలా తెలిపారు. నీవు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ స్సాలిస్ రహ్మా గారికి చాలా ఇష్టమైనవాడివి అని మేము వారిని ఏడ్పించేవారము. అదే విధముగా ప్రతి ఖిలాఫత్ కాలంలో వారు చాలా స్వచ్ఛతతో, విధేయతతో కూడ ఉదాహరణను చూపారు. అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!, వారి పట్ల దయానుగ్రహాలను కురిపించుగాకా!. వారి స్థాయిని అంతస్తును పెంచుగాకా! వారి లాంటి గొప్ప ముబల్లిఘ్‌లను మరియు సేవకులను అల్లాహ్ తాలా జమాఅత్‌కు అనుగ్రహించుగాకా!.

నేను కూడ వారిని ఇప్పుడు నేను తెల్పినట్లుగా సంపూర్ణ విశ్వాసిగా, నిస్వార్థ పరుడిగా చూశాను.

అల్లాహ్ తాలా విడిచి వెళ్ళిపోయేవారి చోటును పూరించుగాకా!, ఇండోనేషియాకు చెందిన మురబ్బియాన్‌లు, ముబల్లిఘ్‌లు ప్రత్యేకించి వారి నడవడికను ఎప్పుడు ముందుంచుకోవాలి. అదే విధముగా ఇతర ప్రపంచపు ముబల్లిఘ్‌లు కూడ అనుసరించాలి. వీరు పురాతన మానవులు కారు. ప్రస్తుత కాలపు మనుషులు. వీరు ధర్మానికి ప్రాపంచికతపై ప్రాధాన్యతనిచ్చారు. తమ జీవిత అంకిత హక్కును చెల్లించారు.

తదుపరి ప్రస్తావన జైనబ్ రజమాన్ సాహెబా గారిది. యూసూఫ్ ఉస్మాన్ కాంబాలియా సాహెబ్ మరబ్బి సిల్‌సిలా తంజానియా గారి శ్రీమతి గారిది. వీరు 70 సంవత్సరాల వయస్సులో కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వీరి భర్త యూసుఫ్ ఉస్మాన్ కాంబాలియా గారు ఇలా తెలిపారు. ఈ భవదీయుడి శ్రీమతి చాలా పుణ్యాత్మురాలు. స్వచ్ఛమైన వారు. జమాఅత్ యొక్క ప్రతి పనిలో పాల్గొనేవారు. పొరుగువారితో చాలా సత్ససంబంధాలను కలిగియుండేవారు. పేదవారి మరియు అనాథల మంచి చెడులు చేసేవారు. మురబ్బీలకు చాలా సేవలందించేవారు. వారిని గౌరవించేవారు. చందాలలో ఎల్లప్పుడు ముందుండేవారు. మేము ఎక్కడ ఉన్నాకూడ వారు జమాఅత్ పనిలో ఎల్లప్పుడు ముందుండే వారు. అహ్మదీయులందరితో చాలా స్వచ్ఛతతో, మర్యాదతతో వ్యవహరించేవారు. రెండు, రెండున్నర సంవత్సరాల నుండి కేన్సర్ వ్యాదికి గురైనారు. వైద్యం కూడ చేయించారు. చాలా గొప్ప గొప్ప వైద్యులు వారికి వైద్యం చేశారు. కాని చివరికి అల్లాహ్ తాలా సృష్టిధర్మం జయించింది. కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. మరల ఇలా వ్రాసారు. జనాజాలో పాల్గొనడానికి ట్యాబూర్ మరియు వివిధ ప్రాంతాలలో నుండి 1000 మంది వరకు పాల్గొన్నారు. వారిలో అహ్మదీయేత బంధువులు కూడ ఉన్నారు. ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు. అందరి వివాహం జరిగింది. అల్లాహ్ తాలా వారిని కూడ కరుణించుగాకా!, వారిపై కూడ దయానుగ్రహాలను కురిపించుగాకా!.

తదపరి ప్రస్తావన హలీమా భేగం గారిది. వీరు షేక్ అబ్దుల్ ఖాదిర్ దర్వేష్ ఖాదియాన్ గారి శ్రీమతి. గత నెలలో వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. మృతురాలు నమాజ్‌లను, ఉపవాసాలను క్రమం తప్పకుండా పాటించేవారు. సహనశీలురు, కృతజ్ఞతురాలు, సాధారణ మనస్థత్వం గలవారు. ఎల్లప్పుడు సంతోషంగా కనిపించే వారు. పిల్లలకు కూడ నమాజ్ మరియు ఖుర్‌ఆన్ కరీం తిలావత్‌ను అలవాటు చేయుటకు కృషి చేసేవారు. వారికి ఆరోగ్యం సహకరించినంత వరకు ఖాదియాన్‌లోని పిల్లలకు ఖుర్‌ఆన్ నేర్పించారు. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానం గలవారు, ఖలీఫా గారి నుండి వెలువడిన ప్రతీ ప్రోత్సాహకానికి లబ్బేక్ పలికేవారు. దర్వేషీ కాలంలో కూడ ఎంతో సహనంతో, కృతజ్ఞతతో జీవించారు. పేదరికం అయినా కూడ ఏనాడు ఎవ్వరిని ఏమి అడిగినది లేదు. మృతురాలి ఇళ్ళు దారుల్ మసీహ్‌కు సమీపంలో ఉన్నందున జల్సా సాలాన రోజులలో వారి ఇల్లు అతిథులతో నిండిపోయేది. అతిథులను ఎంతో సాధరముగా ఆహ్వానించేవారు. వారికి అన్ని విధాలుగా ఆతిథ్యాన్ని అందించేవారు. మృతులు వసియ్యత్ చేశారు. వారి కుమారుడు షేక్ నాసిర్ వహీద్ గారు ఇప్పుడు నూర్ అసూపత్రిలో తాత్కాలిక అడ్మినేస్ట్రేటర్‌గా సేవలందిస్తున్నారు. వీరికి ముగ్గురు కుమార్తేలు అందరి వివాహం బయటి దేశాలలో జరిగింది. అల్లాహ్ తాలా మృతురాలిని కరుణించుగాకా!, వారినిమన్నించుగాకా!.

తదుపరి ప్రస్తావన గౌరవనీయులైనా మేలే ఉనీసా ఇపిసాయి గారిది. వీరు కేరిబాస్‌కు చెందినవారు. వీరి జీవిత ఘట్టాలు కూడ చాలా ఆశ్చర్యముగా ఉన్నాయి. అహ్మదియ్యత్‌ను స్వీకరించు ఘట్టము కూడ చాలా విచిత్రముగా ఉన్నది. చాలా స్వచ్ఛత గలవారు, వినయ, విధేయతలు గల మహిళ. వీరు కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వీరి వయస్సు 73 సంవత్సరాలు. కెరాబీస్ మురబ్బి గారైన ఖ్వాజ ఫెహద్ గారు ఇలా తెలిపారు. మేలే ఉనీసా ఎపిసాయి గారు కెరిబాన్ జమాఅత్‌కు చెందిన మొదటి ముసల్మాను మరియు మొదటి అహ్మదీ మహిళ. ఏదో విధముగా వీరికి ఖుర్‌ఆన్ మజీద్ ప్రపంచపు ఏదో ఒక ప్రాంతంలో లభించింది. ఎలాంటి చోట అనగా ఇతర వస్తువులతో పాటు పుస్తకాలు కూడ చాలా అరుదుగా లభిస్తాయి వారికి ఖుర్‌ఆన్ మజీద్ లభించినప్పుడు వారు స్వయముగా చదవడం ప్రారంభించారు. అనువాదం ఉండవచ్చును. ఖుర్‌ఆన్‌ను చదివిన తరువాత మేలే ఉనీసా ఎపిసాయి గారు ఖుర్‌ఆన్ మజీద్ పట్ల ఎంతగా ఆకర్శితురాలైనదనగా, స్వయముగా వారే మనస్సులో విశ్వసించారు. అప్పటి నుండే వారు ముసుగును ధరించడం ప్రారంభించారు. అహ్మదియ్య ముస్లిం మొదటి ముబల్లిఘ్ గారు హాఫిజ్ జిబ్రాయిల్ సయీద్ గారు కేరిబాస్ వెళ్ళినప్పుడు వారు ఆప్రాంత వాసులలో ఇక్కడ ఎవరైన ముసల్మానులు ఉన్నారా? అని అడిగారు. అందుకు అందరు మేలే ఉనీసా ఎపిసాయి గారిని చూపించారు. ఆపై ఈ దేశం మొత్తంమీద ఈమే ఒక్కరే ముసల్మాను అని కూడ చెప్పారు. దేవుని అనుగ్రహంను చూడండి. గౌ మేలే ఉనీసా ఎపిసాయి గారు మనస్సులో ఇస్లాంను విశ్వసించిన తరువాతఒక సంవత్సరం లోపలే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మాహుల్లాహ్ తాలా గారి ఆదేశం మేరకు ముబల్లిఘ్ సిల్‌సిలా అక్కడికి చేరుకున్నారు. ఆ ధైర్యశాలి అయినా మహిళ ముబల్లిఘ్ చేరుకోవడానికి ముందే వారు తమ కుటుంబీకులకు మరియు మిత్రులకు ఇస్లాం యొక్క ప్రచారం ప్రారంభించినది. అందుకే ఆ చిన్నపాటి లక్షమంది జనం ఉన్న దేశంలో ఆమే ఒక మహిళ ముసల్మానులా ప్రముఖురాలైంది. అందుకే ముబల్లిఘ్ సిల్‌సిలా హాపిజ్ జిబ్రాయిల్ సయీద్ గారు కేరీబాస్ దేశానికి చేరుకున్నప్పుడు అల్లాహ్ తాలా వారినే ముందు వారికి ఒక సహాయకురాలిని ఇచ్చాడు. అలా అక్కడ ఒక జమాఅత్ ఏర్పడింది.

ఒకే ఒక ముసల్మాను మహిళ, ముసుగును ధరించి, ప్రజలకు ప్రచారం చేయడం వలన ప్రాచుర్యం పొందినది. మొదటి ముబల్లిఘ్ జిబ్రాయిల్ గారు కెరీబాస్‌కు చేరుకున్నప్పుడు గౌ మేలే ఉనీస్ గారు బైఅత్ చేశారు. అలా అహ్మదియ్య జమాఅత్‌లో చేరినారు. వారే ముబల్లిఘ్ సిల్‌సిలా ఉండడానికి తగిన ఏర్పాటు చేశారు. సౌకర్యాలను సమకూర్చినారు. ఆ తరువాత ప్రచారంలో మునిగిపోయారు. చాలా మంది వారి ప్రచారం వలన జమఅత్‌లోకి చేరినారు. వారికి జమాఅత్ పట్ల చాలా అభిమానం ఉన్నది. మురబ్బీలను చాలా గౌరవించేవారు. ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్న కూడ వారి విశ్వాసం ఎన్నడు సన్నగిల్లలేదు. ఎక్కడికి వెళ్ళిన ముసుగు ధరించి వెళ్ళేవారు. వారి ఇస్లామీయ వస్త్రాలు కూడ వారి ప్రచారానికి ఆధారంగా నిలిచాయి. ప్రజలు వారిని పరిహసించిన కూడ, కొన్ని సందర్భాలలో దూషించిన కూడ, వాదోపవాదనలు చేసేవారు, ఇబ్బందికి గురి చేసేవారు, అయినా కూడ వారు ఎన్నడు తమ విశ్వాసాన్ని ముసుగును పడిపోకుండా చూసుకున్నారు. వారు చాలా గొప్ప ఉదాహరణను నిలిపారు. ముసుగు అల్లాహ్ కొరకు ధరించినప్పుడు నేను ప్రజలకు ఎందుకు భయపడాలి అని భావించారు. ప్రారంభంలో వారు మనస్సులో ఇస్లాంను స్వీకరించినప్పుడు నమాజ్ ఎలాచదవాలో తెలిసేది కాదు. కావున సజ్దా లేకుండానే ఆమెకు ఆమేగా ప్రార్థనలు చేసేది. వారి వారి నూతన

ప్రార్థన విధానాన్ని చూసి చాలా కోపాన్ని ప్రదర్శించారు. ఖుర్‌ఆన్ మజీదను చింపివేస్తానని కూడ బెదిరించాడు. అందుకు వారు తన తండ్రికి అలాగైనచో మరి బైబిల్‌లో హజ్రత్ ఈసా తన దేవుని ముందు సజ్దా చేసినట్లు పేర్కొనబడిన ఆ ప్రతులను కూడ చింపి వేయాలి కాదా అని సమాధానం ఇచ్చింది. వారు తమ అభిమతంపై చాలా బలంగా నిలబడ్డారు. మరల అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ముబల్లిఘ్ సిల్‌సిలా రావడం వలన వారు స్వయముగా నమాజ్‌ను నేర్చుకున్నారు. ఆ తరువాత ప్రజలకు కూడ నేర్పించారు. ప్రపంచపు ఆ కోణంలో ప్రజలందరు ఇస్లాంను చెడుగా చూసినప్పుడు ఆ సమయంలో ఈ మహిళ నిలబడి అందరిని ఎదురించింది. ఎలాంటి భయాందోళనలు లేకుండా ఇస్లామీయ బోధనలను వారు ప్రజల ముందు ఉంచేవారు. అల్లాహ్ తాలా కాకుండా వారు మరెవరికి భయపడలేదు. ఆ ప్రత్యేకత వలనే చాలా మందిపై, రాజకీయ నాయకులపై ఆమే తన ప్రభావాన్ని చూపసాగింది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఆ ప్రభావం మరియు విశ్వాసం పటిష్టం కావడం వలన రాజకీయ నాయకులపై ఎంత ఒత్తిడిని కల్గించింది అనగా వారు చివరికి జమాఅత్ యొక్క రిజిస్ట్రేషన్ వ్యవహారంలో కూడ వారు సహకరించారు. అంతకు ముందు వారు వ్యతిరేకతల వలన అనుమతించుటకు సిద్ధముగా లేకుండిరి. చాలా మందికి వారు తెలుసు. వారి ప్రభావం ఎంతగా ఉండే దనగా వారి ముందు ఎవ్వరు కూడ ఇస్లాంకు వ్యతిరేకముగా ఎలాంటి సంభాషణలు చేసేవారు కారు.

ప్రజలు రావడానికి, వారికి ఏ అనుమానం ఉన్న అడుగటానికి వారు తమ ఇంటిని ఎల్లప్పుడు తెరిచే ఉంచేవారు. తమ ఇంట్లోనే నమాజ్‌లను చదవమని అందరిని ప్రోత్సహించేవారు. చాలా కాలం వరకు వారు తమ ఇంటినే నమాజ్ సెంటర్‌గా మార్చినారు. వారి కుమారుడు అహ్మద్ ఇపిసాయి గారు యుక్త వయస్సుకు చేరుకున్న తరుణంలో వారు వారిని జమాఅత్ కోసం అంకితం చేశారు. జామిఅ అహ్మదియ్య ఘానాకు పంపించారు. నీవు ఎందుకు నీ కుమారుడిని అటు వైపు పంపుచున్నావు, వారు నీ కుమారుడిని అక్కడే చంపివేస్తారు. అని ప్రజలు వారిని చాలా వరకు అడ్డుకోవడానికి ప్రయత్నించారు. కాని వారు మాత్రం చాల గర్వముగా తన కుమారుడిని పంపించారు. కాని అల్లాహ్ తాలా సృష్టి ధర్మం మేరకు అహ్మద్ ఎపిసాయి మలేరియాకు గురై అక్కడే చనిపోయారు. అప్పుడు కూడ ఆ ప్రజలే వచ్చారు. ఆపై ఇలా అన్నారు. చూశావా!. ఇస్లాం అసత్య ధర్మం అందుకే నీ కుమారుడు మరణించాడు. కాని మేలే ఉనీసా ఎపసాయి గారు అందుకు ఏ మాత్రం చింతించలేదు. ఎవరి మాటలను పట్టించుకోలేదు. ఇస్లాంపై చాలా పటిష్టముగా ఉన్నది. పైగా ఇస్లాం కోసం అంతకు రెట్టింపు ఉత్సాహంతో సేవ చేయడం కొనసాగించారు. వారి విశ్వాసంలో ఎలాంటి మార్పు రాలేదు. వారి ముసుగులో ఎలాంటి మార్పురాలేదు. వారి మిగిలిన కుమారులు కూడ ఇస్లాంపై స్థిరముగా ఉన్నారు. ప్రచారం చేస్తున్నారు.

వారు తమ జ్ఞాపకార్థం ముగ్గురు కుమార్తేలు మరియు ఒక కుమారుడిని వదిలి పెట్టారు. అల్లాహ్ తాలా వారికి కూడ సహనాన్ని అందించుగాకా!. వారి తల్లి అడుగుజాడలో నడుస్తూ ఇస్లాం మరియు అహ్మదియ్యత్‌కు సేవలందించు భాగ్యమును పొందుగాకా!.

అల్లాహ్ తాలా వారి ద్వారా విత్తబడిన ఈ విత్తనంలో శుభములను కల్గించుగాకా!, వారి కోరిక మేరకు వారి ఈ చిన్నపాటి ద్వీపము అహ్మదియ్యత్ ఒడిలో చేరుగాకా!, అల్లాహ్ తాలా ఇలాంటి ధైర్యవంతులను, తమ ఆదర్శాన్ని చూపించు వారిని, తమ ప్రచార ఉత్సాహాన్ని ప్రదర్శించు, తమ విశ్వాసంపై పటిష్టముగా ఉండు మహిళలను అధికముగా జమాఅత్‌కు అందించుగాకా!. ముబల్లిఘ్‌ల కంటే ఎక్కువ ప్రచార హక్కులను చెల్లించు తల్లులను కూడ అధికముగా జమాఅత్‌కు అందించుగాకా!.

అల్లాహ్ తాలా అందరిని మన్నించుగాకా!, అందరిని కరుణించుగాకా!, అందరి స్థాయి అంతస్థులను పెంచుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్**

**(క్రీ.శ మార్చి 27, 2015 వ తేదిన యు.కే లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన అవతరణ ఉద్దేశ ఐదు విభాగాలను ప్రస్తావించిరి. వాటిలో ఒక విభాగము కరపత్రముల ప్రచురణ. అనగా ప్రచారము, నిదర్శనమును పూర్తి చేయుటకు కరపత్రముల ప్రచురణ.

ఒక చోట వారిట్లనిరి.

"నిదర్శనమును పూర్తి చేయుటకు వ్యతిరేకులు, తిరస్కృతుల ఆహ్వానములో నేడు నేను 40 కరపత్రములను ప్రచురించదలచితిని. తద్వారా నేను ఏ కార్యమునకై పంపబడినానో దానిని పూర్తి చేసినానని ఏకేశ్వరుడైన అల్లాహ్ ఆస్థానములో ప్రళయ దినమున చెప్పగలను".

(అర్బయీన్ నం.1 – రూహానీ ఖజాయిన్ సంపుటి 17 పుట 343)

ఈ కొద్ది కరపత్రములే కాక లేక ఒక్క సారి మాత్రమే కాక గమనించినచో వారు తమ ప్రకటన కంటే ముందు నుండి మృతి చెందే వరకు అనన్య కరపత్రములు వారు ప్రచురించిరి. ఇవన్ని ధార్మిక ప్రపంచ ఒక నిధి. ముస్లిములు, క్రైస్తవులు, ఇతర మతస్తులను కూడ వినాశనము కాకుండా రక్షించవలెనని వారిలో ఒక చింత యుండెను. వారు ఒంటరిగానే ఈ పని చేసేవారు. ఇందుకు వారెంతో కష్టపడేవారు. వారి పెద్ద పెద్ద రచనలు కూడ యున్నవి. మానవ జాతి పట్ల ప్రేమానురాగ వ్యాకులత, ప్రపంచ సవరణ బాధ వారి చిన్న కరపత్రముల ద్వారా కూడ బహిర్గతమగును. ప్రపంచ సవరణ అను ఈ బాధను కొనసాగించుట వారి జమాఅత్ సభ్యుల కర్తవ్యము కూడ. కనుక ఇటువైపు కూడ శ్రద్ధ వహించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ బాధ, ఇందుకు వారి అసాధారణ కష్టము గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఒక చోట ఇట్లు తెలిపిరి.

"హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉదాహరణ మన ముందున్నది. అనారోగ్యముతో నున్నను దివారాత్రులు కష్టపడేవారు. కరపత్రము తర్వాత కరపత్రము ప్రచురించేవారు. వారి పనిని చూచి ప్రజలు ఆశ్చర్యపడేవారు. ఒక కరపత్రము ఇచ్చిన తర్వాత దాని ప్రభావము అనగా ఆ కరపత్రము వలన ఏర్పడిన వ్యతిరేకత చల్లారక ముందే మరొక కరపత్రము ప్రచురించేవారు. ఈ సందర్భమున కరపత్రము జారీ చేయుట వలన ప్రజలలో దురభిప్రాయము ఏర్పడునని సభ్యులు అభిప్రాయపడేవారు. కాని వారు ఖాతరు చేయకుండా లోహమును వేడిలోనే మరల్చవచ్చునని అనేవారు. ఉత్సాహములో ఏ మాత్రం చల్లదనము వచ్చినా వెంటనే మరో కరపత్రము ప్రచురించేవారు. తద్వారా మరల వ్యతిరేక ఉత్సాహము ఉప్పొంగేది. వారు రాత్రింబవళ్లు ఇలాగే పని చేసిరి. ఇదే సఫలమునకు కారణము. ఈ కారణమును మనము అవలంభించినచో సఫలము కావచ్చును. వ్యతిరేకత తగ్గవలెనని ఆలోచించకూడదు". (అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ దివి:9 నవంబర్ 1943 పుట 2 సంపుటి 31 నం.263)

వ్యతిరేకత ఎదురగుచుండగానే కరపత్రము కూడ ప్రచురించవలెను. అప్పుడే ప్రభావము ఏర్పడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలమునే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ప్రస్తావించుచు ఇట్లనిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో ప్రచారము కరపత్రముల ద్వారా జరిగేది. ఆ కరపత్రములు రెండు, నాలుగు పుటలలో యుండెడివి. వాటి వలన దేశములో విప్లవము ఏర్పడేది. అధికముగా వాటిని ప్రచురించేవారు. ఆ కాలములో అధికమనగా ఒకటి రెండు వేల సంఖ్యని భావించేవారు. కొన్ని సార్లు పది పది వేల సంఖ్యలో కూడ కరపత్రములు ప్రచురించబడేవి. కానిప్పుడు మన జమాఅత్ ఇరవై రెట్లు అధికముగా గలదు. ఇప్పుడు కరపత్రముల ప్రచారమనగా యాభై యాభై వేలు లేదా లక్ష లక్ష పంఖ్యలో కరపత్రములు ప్రచురించవలెను. అప్పుడు కరపత్రములు ఎలా మన వైపు ప్రజలను





J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

ఆకర్షించునో చూడుము. గతములో కరపత్రములు 12 సార్లు ప్రచురించబడినచో ఇప్పుడు సంవత్సరములో రెండు మూడు సార్లు చేసినను రెండు లేదా నాలుగు పుటలకు పరిమితం చేసినను అవి ఒక్కొక్క లక్ష లేదా రెండు రెండు లక్షల సంఖ్యలో ప్రచురితమైనచో అవి ఏ విధముగా విప్లవము సృష్టించునో తెలియును".

(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 33 పుట 5,6 అల్‌ఫజల్ 11 జనవరి 1952)

మూడు, నాలుగు సంవత్సరముల క్రితము ఒకటి రెండు పుటలతో కూడిన కరపత్రములు సిద్ధము చేసి ప్రచారము చేయవలెనని నేను జమాఅతులకు సూచించితిని. లక్షల సంఖ్యలో చేయవలెనని ఇందుకు టార్గెట్ కూడ విధించి యుంటిని. తద్వారా ఇస్లాం అందమైన బోధన కూడ ప్రపంచమునకు తెలియును. ఇస్లాం వాస్తవికత ప్రపంచమునకు తెలియవలెను. ఈ కాలములో అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపి ఇస్లాం పునరుజ్జీమునకు సంకల్పించి, నిజమైన బోధనను జారీ చేసినాడని ప్రపంచమునకు సందేశము అందవలెను. తన దాసులను షైతాన్ నుండి రక్షించుటకు ఇప్పటికి అల్లాహ్ తాలా తన అవతారులను పంపునని ప్రపంచమునకు తెలియవలెను. ఈ విధముగా పని చేసిన జమాఅతులలో చాలా మట్టుకు అల్లాహ్ తాలా కృపానుసారము గొప్ప అనుకూల ఫలితములు వెలువడినవి. స్పేన్‌లో జామిఆ విద్యార్థులను నేను పంపియుంటిని. వారక్కడ చాలా పని చేసినారు. సుమారు మూడు లక్షల వరకు వివిధ కరపత్రములు పంచి పెట్టిరి. ఇదే విధముగా ఇప్పుడు జామిఆ కెనడా విద్యార్థులు స్పేనిష్ దేశములలో, మెక్సికోకు వెళ్లి ఈ కరపత్రములను పంచి పెట్టిరి. అల్లాహ్ కృపానుసారము దీని వలన ప్రచార మైదానములో విశాల మార్గములు తెరుచుకొన్నవి. బైఅత్‌లు కూడ అయినవి.

కనుక ఇందు కొరకు ఒక కరపత్రము తర్వాత మరొకటి ప్రచురించవలెను. పెద్ద పెద్ద పుస్తకములు పంచి పెట్టే బదులు వీటిని పంచిపెట్టవలెను.

కరపత్రముల ప్రచురణ ఏ విధముగా యుండవలెనో తమ అభిప్రాయమును తెలుపుచు ఒక చోట మాట వరుసలో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. తాము స్వయముగా కరపత్రములు ప్రచురించుతామని కొందరు కోరెదరు. ఆ కాలములో కూడ కోరేవారు. ఇప్పుడు అంత సంఖ్యలో చేయకున్నను కొందరైనా తమ వైపున ప్రచురించవలెనని కోరుదురు. దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి.

"ఈ కరపత్రములను కేంద్రము నుండి ప్రచురించి, వాటిని పంచిపెట్టవలెను. వాటి ప్రచురణను పెంచవలెను. స్వంతముగా కరపత్రములను ముద్రించడంతో నా పేరు కూడ రావలెనని స్వయం ప్రసన్నత కలుగును. ఇది ఎంత ఘోర వ్యాధి అనగా దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సంఘటనను ప్రస్తావించేవారు. (అనగా కొందరికి స్వయం ప్రసన్నత లేదా తమ అభిప్రాయమును వ్యక్తపరచుట, తన ప్రొజెక్షన్ ను కొందరు కోరుదురు. దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సంఘటనను ప్రస్తావించేవారు. ఒక స్త్రీ యుండెను. ఆమె ఒక ఉంగరము చేయించుకొనెను. కాని ఒక్క మహిళ కూడ దానిని పొగడలేదు. ఒక రోజు ఆమె తన ఇంటికి నిప్పు పెట్టెను. ప్రజలు గుమికూడినప్పుడు ఈ ఒక్క ఉంగరము తప్ప ఏమి మిగల లేదని అనెను. దీనిని ఎప్పుడు చేయించితివని ఒకరు ప్రశ్నించెను. ఈ ప్రశ్న ఇంతకు ముందు ఎవరైనా అగిడియుంటే నా ఇల్లు కాలిపోయేది కాదని ఆ స్త్రీ అనెను. వాస్తవానికి పేరు ప్రతిష్టలు పొందు కోరిక ఎటువంటిదనగా అది ఎవరికి తగులునో అతన్ని కాల్చి బూడిద చేయును. కాని ఆ వ్యక్తికి తెలియనే తెలియదు".

(అహెమ్ ఔర్ జరూరి ఉమూర్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 13 పుట 340)

ఇది కరపత్రము వరకు పరిమితం కాదు. ఇతర విషయములలో కూడ స్వయం ప్రసన్నత, పేరు ప్రతిష్టల విషయము మెదడులో కలిగినప్పుడు మానవుడు దానికి కృషి చేసినచో దానితో ఎలాంటి లాభము కలుగక నష్టములు అధికమగును. ఇప్పుడు ప్రచార మైదానములో అల్లాహ్ తాలా కృపానుసారము ఎంత విశాలత ఏర్పడినదనగా ఎవరైనా వ్యక్తిగతంగా కరపత్రము ప్రచురించినా అది చాలా తక్కువే అగును. కాని తమ పరిధిలోనే స్వయం ప్రసన్నత కొద్ది గొప్ప బహిర్గతమగును. కాని సదుద్దేశముతో చేయబడినచో, అందరు కేవలం స్వయం ప్రసన్నత కొరకు చేయుచున్నారని కాదు. కొందరు సదుద్దేశులు కూడ యుందురు. ఎవరైనా స్వయముగా ముద్రించుచున్నా, వారి దృష్టిలో అది మంచిదైనచో దానిని విశాలముగా చేయవలెను, వ్యాపింపజేయవలెను. ఎవరి హృదయములోనైనా మంచి ఆలోచన కలిగినచో, దానితో కరపత్రము సిద్ధము కాదలచినచో అకర్షితముగా యున్నచో, ప్రజల దృష్టిని అకర్షించే విధముగా యున్నచో, వ్యాసము కూడ మంచిగా యున్నచో దానిని జమాఅత్ వ్యవస్థకు అందించవలెను. అది లాభదాయకమైనచో దానిని జమాఅత్ వ్యవస్థ ముద్రించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, అనుచరుల గురించి గల హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు తెలిపిన పలు సంఘటనలను ఇప్పుడు నేను ప్రస్తావింతును.

ఒక చోట వారిట్లనిరి. "అఫ్ఘానిస్తాన్ అమరులపై రాళ్లు పడుచున్నప్పుడు వారు ఆందోళన చెందలేదు. స్థిరత్వము, ధైర్యముతో వాటిని స్వీకరించేవారు. విపరీతముగా వారిపై రాళ్లు పడినప్పుడు సాహిబ్జాదహ్ అబ్దుల్లతీఫ్ షహీద్, నీమతుల్లాహ్ ఖాన్ గారు ఇతర అమరులు ఇట్లనిరి. ఓ అల్లాహ్! వీరిని కరుణించి వీరికి మార్గదర్శనము ప్రసాదించుము. వాస్తవమేమనగా ప్రేమానురాగము మానవునిలో యున్నప్పుడు అతని రూపు రేఖలు మారిపోవును. అతని మాటలో ప్రభావము ఏర్పడును. అతని ముఖ కాంతి కిరణాలు ప్రజలను ఆకర్షించును." హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. "నాకింకా గుర్తున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో వేలాది మంది (ఇక్కడికి) ఖాదియాన్ వచ్చినారు. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను చూచినప్పుడు ఈ ముఖము అసత్యులది కాదని అనిరి. వారు వారి నోట ఒక్క అక్షరము కూడ వినకుండానే విశ్వసించిరి". (అల్లాహ్ తాలా కె రాస్తేమేం తకాలీఫ్-అన్వారుల్ ఉలూమ్ సంపుటి 13 పుట 96)

ఈ ఉదాహరణలు నేడు కూడ మనకు కనిపించుచున్నవి. మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిత్రమును చూచి ఇది అసత్యుల ముఖము కాజాలదని బైఅత్ చేసినామని నాకు అనేక ఉత్తరములు వచ్చుచుండును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనేవారని మరల హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లు ప్రస్తావించిరి. మన జమాఅత్‌లో మూడు రకాల ప్రజలు చేరినారు. ఇట్లనిరి. "నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అనేక సార్లు విన్నాను. వారిట్లనేవారు. మన జమాఅత్‌లో మూడు రకాల ప్రజలున్నారు. మొదటి రకము ఏమనగా నా ప్రకటనను అర్థము చేసుకొని, గమనించి అహ్మదీయులైనారు". (ఆ కాలములో ఇస్లాం స్థితి చాలా చెడిపోయి యుండెను. ముస్లిముల ఐక్యత పూర్తిగా విచ్ఛిన్నమై యుండెను. అందుకే వివిధ రకముల వ్యక్తిత్వములు ఏర్పడెను. ఆ వివిధ రకముల వ్యక్తిత్వములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనను విని, జమాఅత్ సిద్ధమగుచు చూచి, స్వీకరించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి స్థితులను వివరించుచున్నారు. వారు మూడు రకాలు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మొదటి రకము వారి గురించి ఇట్లంటున్నారు.) వీరు నా ప్రకటనను అర్థము చేసుకొని ఆలోచించి అహ్మదీయులైనారు. "నా అవతరణ ఉద్దేశమేమిటో వారికి తెలుసు. గతములో సందేశహరుల జమాఅత్‌లు ఏ విధముగా త్యాగములు చేసినవో మనము కూడ త్యాగములు చేయవలెనని వారికి తెలుసు.

కాని మరొక రకము ఏమనగా వారు హజ్రత్ మౌల్వీ నూరుద్దీన్ గారి వలన మాత్రమే మన జమాఅత్‌లో చేరినారు". (వారికి అవతరణ ఉద్దేశము తెలియదు. కాని వారు హజ్రత్ మౌల్వీ నూరుద్దీన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినారని మాత్రమే బైఅత్ చేసినారు. ఇట్లనిరి) "వారు వారి ఉపాధ్యాయులుగా యుండిరి. వారిని గౌరవనీయ, వివేకులుగా భావించేవారు. మౌల్వీ గారు అహ్మదీ అయినందున రండి మనము కూడ అహ్మదీలగుదామని వారనిరి. మన సంస్థతో వారి బంధము మౌల్వీ గారి వలన ఏర్పడినది. సంస్థ వివేకము, ఉద్దేశమును వారు అర్థము చేసుకోలేదు.

వీరు కాక మరో మూడో రకమైన వర్గము కొందరు యువకులది. వారి హృదయములో ధార్మికంగా కాక పోయినా జాతీయంగా ఇస్లాం బాధ యుండెను. (అనగా ధార్మికంగా ఎలాంటి బాధ లేకుండెను. కాని ముస్లిముల స్థితి చూచి ఒక వర్గము, సంస్థ యుండవలెనని కోరిరి. కనుక ఇటువంటి వారు కూడ జమాఅత్‌లో ప్రవేశించిరి. కాని ధర్మముపై అధిక శ్రద్ధ గలదని తర్వాత వారు చూచినప్పుడు వారిలోని అనేకులు వివిధ సమయములలో విడిపోయిరి. ద్వితీయ ఖిలాఫత్ సమయములో కూడ వారిలోని అనేకులు విడిపోయిరి.

నేడు కూడ ముస్లిములలో నుండి నవయువకులు ఉద్రేకము కలిగి యున్నారు. తప్పుడు మార్గములో ఉగ్రవాద సంస్థలలో చేరి కేవలము ముస్లిముల జాతీయ గుర్తింపు కొరకు జాతీయంగా మన కొరకు ఒక సంస్థ, ఒక వర్గము యుండవలెనని వారు భావింతురు. కాని వారికి ధార్మికంగా ఏమియును తెలియదు. ఇరాక్, సీరియా నుండి అందుచున్న నివేదికలలో ఇట్లుండును. వారి అనేక కార్యముల గురించి ఇవి ఖుర్ఆన్, హదీసు ప్రకారము లేవని అడిగినచో మాకీ విషయము

తెలియదని వారందురు. మాకు చెప్పిన విధముగా, దీని ద్వారా ముస్లిముల ప్రత్యేకత ఏర్పడుచున్నది. దీనిని మేము ఇస్లాం పేరున స్థాపించవలెను. ఇటువంటి వారు కూడ యుందురు. జాతీయంగా మేము ఏకము కావలెనని వారు కోరుదురని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి.) "వారిలో ఒక వర్గము యుండవలెను. కొన్ని సంస్థలు ఏర్పాటై పాఠశాలలు జారీ కావలెను." (కొందరు జాతీయపరంగా సత్కార్యములు చేయదలతురు) "కాని సాధారణ ముస్లిముల కొరకు ఒక వర్గము ఏర్పాటు చేయుట వారికి అసాధ్యమైనందున మన వద్ద నున్న ఒక సమూహమును చూచి వారు మన వైపు వచ్చిరి. పాఠశాలలు ఏర్పాటై ప్రజలు పట్టాలు పొందవలెనని వారు కోరుచున్నారు. అందుకే వారు మన జమాఅత్‌ను ధర్మము కాదు, ఒక సంస్థగా భావింతురు. ప్రపంచములో ప్రగతికి భావించు మార్గములు వేరు. ధర్మములో ప్రగతికి భావించు మార్గములు వేరు. సంస్థలు ఒక రకంగా ప్రగతి చెందును, ధర్మము మరో రకంగా ప్రగతి చెందును. ధర్మ ప్రగతికి ప్రవర్తనలను చక్కదిద్దుట అనివార్యము." (ప్రవర్తనలు సరి అగుట, గొప్ప ప్రవర్తనలు యుండుట ధర్మ ప్రగతికి అనివార్యము.) "త్యాగము, అంకిత భావము ఏర్పాటు కావలెను. నమాజులు చదువవలెను." (తద్వారా ఆధ్యాత్మికతలో ప్రగతి కలుగును) "ఉపవాసములు యుండవలెను. అల్లాహ్ తాలాపై నమ్మకము పెంచవలెను. అతని వినమ్రత, విధేయతకై ప్రతిజ్ఞ చేయవలెను. మనము అన్ని విషయములు మాట్లాడినచో ప్రపంచ దృష్టిలో మనము పిచ్చివారమగుదుము. కాని అల్లాహ్ దృష్టిలో మన కంటే గొప్ప వివేకవంతులు ఎవరుండరు. ముస్లిములు ఆర్థిక త్యాగములు చేసినప్పుడు దాంబికులు ముస్లిములను అవివేకులని అందురని పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. నగదును వృధా చేయుచున్నారు. తమ నగదును ఏదేని మంచి కార్యములో వినియోగించు తెలివి లేదు. ఏదేని విధముగా వారు సమయములను త్యాగము చేసినప్పుడు వీరు పిచ్చివారని అందురు. తమ సమయమును నాశనము చేయుచున్నారు. వీరు ప్రగతి ఎలా సాధింతురు. అనగా ముస్లిములను వారు అవివేకులు లేదా పిచ్చివారందురు. ఈ రెండు నామములే వారు ముస్లిములకు పెట్టియుండిరి. కాని తర్వాత ఈ అవివేకులే ప్రపంచ ఉపాధ్యాయులుగా ఎదిగిన విషయమును గమనించుము. కనుక దాంబికులు అవివేక పద్ధతి అని అంటున్న ఆ ఆవివేక పద్ధతిని మన జమాఅత్ అవలంభించనంత వరకు దానికి సఫలము లభించదు. అవసరమొచ్చినప్పుడు మీరు అబద్ధము కూడ చెప్పదలచినచో, అవసరమొచ్చినప్పుడు కుట్ర కూడ చేయుదలచినచో, అవసరమొచ్చినప్పుడు మోసముతో పని చేయదలచినచో, అవసరమొచ్చినప్పుడు చాడీలు చెప్పి కూడ లబ్ది పొందదలచి కూడ సఫలము లభించవలెనని ఆశించినచో అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వాగ్దానము చేసిన సఫలము మీకెన్నడు లభించదు. ఈ విషయములు ప్రాపంచిక సంస్థలలో పనికి వచ్చును కావచ్చు." (కుట్ర కూడ, మోసము కూడ, చాడీలు కూడ, నిందారోపణ కూడ, ఒకరు మరొకరి పాదములను వెనక్కి లాగుట కూడ) "కాని వీటి వలన ధర్మములో శుభము కలుగక అల్లాహ్ తాలా శాపము పడును."(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 19 పుట 686-688, అల్‌ఫజల్ దినపత్రిక 27 సెప్టెంబర్ 1938 పుట 3)

కనుక సర్వ గొప్ప సత్‌ప్రవర్తనలు, ఆధ్యాత్మికతలో అభివృద్ధి అను విషయములు ధార్మిక జమాఅత్‌లలో యుండవలెను. కనుక ప్రతి అహ్మది తన విశ్వాస ప్రమాణములను, ఆధ్యాత్మిక ప్రమాణములను గొప్ప స్థాయికి చేర్చవలసిన అవసరమున్నది.

తాలీముల్ ఇస్లాం ఉన్నత పాఠశాల స్థాపన నేపథ్యము, అవసరము గురించి వివరించుచు ఒక సంఘటన వారిట్లు తెలిపిరి. ఒకప్పుడు తాలీముల్ ఇస్లాం కళాశాల ప్రారంభమైనది. ఇన్ని లక్షల రూపాయలు మాకు వెంటనే కావలెనని అప్పుడు ఆలోచించుచుంటిమి. కళాశాల నడుపుటకు ఇన్ని లక్షల సంవత్సర ఆదాయము అవసరముండును. లక్షలలో ప్రణాళికలు రూపొందించుచుంటిమి. అప్పటి ఆ స్థితి గురించి వారిట్లు తెలిపిరి. "వాస్తవానికి ఒకప్పుడు ఉన్నత పాఠశాల కొనసాగించుట కూడ కష్టముండెను. ఇక్కడ ఖాదియాన్‌లో ఆర్యుల ప్రాథమికోన్నత పాఠశాల యుండెడిది. ఆరంభములో ఇందులో మన విద్యార్థులు కూడ పోవడం మొదలు పెట్టిరి. మీరు మాంసము భుజించకూడదని ఆర్య ఉపాధ్యాయులు బోధించడం మొదలు పెట్టిరి." (హిందువులు మాంసము భుజించరు.) "మాంసము భుజించుట హింస అనబడును. ఇస్లాంపై దాడులు జరిగే విధముగా వారు విమర్శలు చేసేవారు. విద్యార్థులు పాఠశాల నుండి వచ్చి ఆయా విమర్శలను తెలిపేవారు." (ఇట్లనిరి) ఇక్కడ ఖాదియాన్‌లో ఒక ప్రాథమిక పాఠశాల యుండెడిది. అందులో కూడ దాదాపు ఉపాధ్యాయులు (టీచర్ల)లందరు ఆర్యులే వచ్చేవారు. ఈ విషయములనే బోధించేవారు. మొదటి రోజు నేను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం కొరకు పోయినప్పుడు (అనగా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు తమ గురించి చెప్పుచున్నారు. నేను ప్రాథమిక పాఠశాలకు విద్యాభ్యాసం కొరకు పోయినాను) మధ్యాహ్నము నా కొరకు అన్నము వచ్చెను. నేను పాఠశాల నుండి బయటికి వచ్చి మధ్యాహ్న భోజనము కొరకు పాఠశాల ఆవరణలో ఒక వృక్షపు నీడన నేను కూర్చున్నాను. నాకింకా మంచిగా గుర్తున్నది. ఆ రోజు కాలేయము వండబడినది. నేను భుజించుటకు దానినే పంపిరి. అప్పుడు మియా అబ్దుల్లాహ్ గారి తండ్రి కీ.శే. మియా ఉమర్‌దీన్ గారు అదే పాఠశాలలో చదివేవారు. కాని వారు పై తరగతిలో చదివేవారు. నేను మొదటి తరగతిలో యుంటిని. నేను భుజించుటకు కూర్చొనగా వారు కూడ వచ్చిరి. వాస్తవానికి వారు ముస్లిములైనను నన్ను చూచి నీవు మాస్ (మాంసము) తింటున్నావా అని అనిరి. ఎందుకనగా ఆర్య ఉపాధ్యాయులు మాంసము తినుట హింస, అతి దుష్టమైన కార్యమని బోధించిరి. మాస్ అను పదమును నేను మొదటి సారి వారితో వినియుంటిని. అందుకే మాంసము అంటున్నారని నేను అర్థము చేసుకోలేక పోతిని. ఇది మాంసము కాదు కాలేయమని నేనంటిని. మాస్ అనగా మాంసమని వారనిరి. ఈ విధముగా మాస్ అను పదమును నేను మొదటి సారి వారి నోట వింటిని. మాంసమును తినుట చాలా దుష్టమైన కార్యము, దాని నుండి దూరముండవలెననే విధముగా వింటిని. సారాంశమేమనగా ఆర్య ఉపాధ్యాయులు ఇటువంటి విమర్శలు చేసేవారు, బాలలు ఇంటికి వచ్చి వారీ విమర్శలు చేయుచున్నారని తెలిపేవారు. తుదకు ఈ విషయము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు చేరినది. ఏది ఏమైనప్పటికి జమాఅత్ త్యాగము చేసి ఒక ప్రాథమిక పాఠశాల స్థాపించవలెనని వారనిరి. ఇలా ప్రాథమిక పాఠశాల ప్రారంభమయ్యెను. మన జమాఅత్ చాలా గొప్ప లక్ష్యమును పొందినదని భావించబడెను. ఈ కాలములోనే మా బావ నవాబ్ ముహమ్మద్ అలీ గారు ప్రస్థానము చేసి ఖాదియాన్ వచ్చేసిరి. వారికి పాఠశాలల అతి ఉత్సాహము యుండెను. అందుకే వారు మాలియర్ కోట్లలో కూడ ఒక ప్రాథమికోన్నత పాఠశాల స్థాపించియుండిరి. ఈ పాఠశాలను ప్రాథమికోన్నతగా మార్చవలెనని నా కోరిక అని వారనిరి." (అనగా ఖాదియాన్ దానిని) నేనక్కడ పాఠశాలను మూసి వేసి అదే సహాయమును ఇక్కడ చెల్లింతును. తద్వారా ఖాదియాన్‌లో ప్రాథమికోన్నత పాఠశాల ఏర్పాటయ్యెను. తర్వాత కొంత నవాబ్ ముహమ్మద్ అలీ గారి ఆసక్తి, కొంత హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు గారి ఉత్సాహము వలన ఇక్కడ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించబడెను. కనుక ఇక్కడ ఉన్నత పాఠశాల ప్రారంభమయ్యెను. ఇది నామమాత్రపు ఉన్నత పాఠశాలగా యుండెను. ఎందుకనగా ఇందులో బోధించేవారు ఇంట్రన్స్ ఉత్తీర్ణులైన వారుండిరి. బహుశా కొందరు ఇంట్రన్స్ అనుత్తీర్ణులైనవారు కూడ యుండిరి. కాని ఏదో ఒక రకంగా ఉన్నత పాఠశాల పేరు వచ్చెను. ఎకువ ఖర్చు చేసే స్థోమత జమాఅత్‌నకు లేకుండెను. ఆలోచన కూడ వచ్చే అవకాశము లేకుండెను. తుదకు ఒక సమయములో ప్రభుత్వము పాఠశాల, హాస్టళ్ళ నిర్మాణము వైపు అధిక దృష్టి సారించెను. కనుక పాఠశాల, హాస్టళ్ళ నిర్మాణము చేయువారికి ప్రభుత్వము సహాయము చేయుననే సమయము వచ్చెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ (రజి) హయాంలో ఇది పాఠశాలతో పాటు హాస్టల్‌గా మారినది. క్రమ క్రమంగా సిబ్బందిలో నైపుణ్యత ఏర్పడినది. విద్యార్థులు చదువుకొనసాగిరి. మొదట 150 యుండగా తర్వాత 3,4 వందలైనారు. అనంతరం 7,8 వందలు కూడ అయినారు. సుదీర్ఘ కాలము వరకు ఈ సంఖ్య కొనసాగెను. 3,4 సంవత్సరములలో ఒక్కసారిగా ప్రగతి చెంది 8 వందల నుండి 17 వందలకు చేరుకొనెను. వెయ్యి కంటే ఎక్కువ అమ్మాయిల సంఖ్య అయినదని నేను విన్నాను. అనగా బాల, మాలికలను కలిపినచో మూడు వేల వరకు సంఖ్య చేరును. తర్వాత మదర్స అహ్మదియ్య, కళాశాల కూడ ఏర్పాటైనవి. నా గత పిలుపు వలన మదర్స అహ్మదియ్యలో కూడ విద్యార్థుల సంఖ్య పెరగడం మొదలైనది. 25, 30 విద్యార్థులు ప్రతి సంవత్సరం రావడం మొదలైనారు. ఈ పరంపర కొనసాగినచో మదర్స అహ్మదియ్య, కళాశాల విద్యార్థుల సంఖ్య 6,7 వందలకు చేరును. లేదా అంత కంటే ఎక్కువే అగును. ఈ విధముగా మనకు ప్రతి సంవత్సరం వంద ముబల్లిఘ్‌లు లభింతురు. ఇంత మంది ముబల్లిఘ్‌లను సిద్ధము చేయవనంత వరకు మనము ప్రపంచములో సరిగ్గా పని చేయలేము." (ఇది కనీస సంఖ్య. అల్లాహ్ తాలా కృపానుసారము ఇప్పుడు వందలు అగుచున్నారు) "క్రీ.శ.1944లో నేను కళాశాలకు పునాది వేసియుంటిని. ఎందునగా మన భావి తరాల ఉన్నత విద్య మన చేతిలో యున్నది. ఒకప్పుడు మన జమాఅత్‌లో చాలా చిన్న పదవి, అతి కొద్ది ఆదాయము గల వారుండేవారు." (నిస్సందేహముగా దీనితో జమాఅత్ చరిత్ర కూడ తెలియును.) నిస్సందేహముగా కళాశాలలో చదివేవారు కూడ కొందరు అహ్మదీయులైనారు.

కాని వారు అరుదుగా భావించబడిరి. అతి కొందరు తప్ప గొప్ప పదవీదారులు, అధిక ఆదాయము అర్జించువారు జమాఅత్‌లో చాలా తక్కువే యున్నారు. ఒక వ్యాపారస్తులు సేట్ లబ్దుర్రహ్మాన్ హాజీ అల్లాహ్ రఖా గారు మద్రాసి యుండిరి. కాని వారి వ్యాపారము కూడ క్షీణించెను. వారి తర్వాత షేఖ్ రహ్మతుల్లాహ్ గారు గడిచిరి. వారు తప్ప మరెవ్వరు గొప్ప వ్యాపారస్తులు మన జమాఅత్‌లో లేకుండిరి. ఏ ఉన్నత పదవి గల వ్యక్తి కూడ లేకుండెను. హజ్రత్ ఖలీఫా అవ్వల్ ఒక సారి నాతో ఇట్లనిరి. చూడు బాబు! సందేశహరులను ఆరంభములో పెద్ద వ్యక్తులు విశ్వసించరని ఖుర్‌ఆన్, హదీస్ ద్వారా తెలియును. కనుక మన జమాఅత్‌లో ఏ పెద్ద వ్యక్తి లేకపోవడం కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు నిదర్శనము. ఒక్క ఈ.ఏ.సి. మన జమాఅత్‌లో లేడు. ఈ విధముగా ఇ.ఏ.సి (ఇది ప్రభుత్వ ఉద్యోగుల విధానములో అసిస్టెంట్ కమీషనర్‌ను అందురు కావచ్చు) చాలా పెద్ద వ్యక్తిగా భావించబడేది.'' హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. కానిప్పుడు చూడుము. ఈ.ఏ.సి.లు వీధులలో తిరుగుచున్నారు. వారి వైపు ఎవరు కన్నెత్తి కూడ చూడరు. ఒకప్పుడు మన జమాఅత్‌లో పెద్దవారు చాలా తక్కువ యుండిరి. తుదకు మన జమాఅత్‌లో ఏ పెద్ద వ్యక్తి లేడు. మన జమాఅత్ ఒక్క ఈ.ఏ.సి.ని కూడ భరించలేదని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ అనిరి.''

(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 27 పుట 150-153)

నేడు అల్లాహ్ కృపానుసారము ప్రపంచములో వందలాది పాఠశాలలు, కళాశాలలు జమాఅత్ నడుపుచున్నది. అల్లాహ్ కృపానుసారము ప్రపంచములోని వివిధ దేశములలో పెద్ద పెద్ద నిపుణులు, అధికారులు యున్నారు. అహ్మదీయులు దేశ పార్లమెంట్ సభ్యులుగా కూడ యున్నారు. విధేయతలో కూడ క్రియాశీలకంగా యున్నారు. ప్రాపంచికములోనే కాదు ఆధ్యాత్మికతలో కూడ ముందున్నారు. ఆఫ్రికాలోని పలు దేశములలో కొందరు అహ్మదీయులు ముఖ్యమైన మంత్రిత్వ శాఖలను నిర్వహించుచున్నారు. ఇది కూడ అల్లాహ్ శుభములలో ఒక శుభము. ఏ విధముగా అల్లాహ్ ప్రగతి అందించుచున్నాడు.

ప్రారంభ అహ్మదీయులు ఎదుర్కొన్న కఠినములను, చాలా ఆరంభ కాలములోని దైవానుగ్రహములను వివరించుచు వారిట్లనిరి. "ఒకప్పుడు అహ్మదియ్య జమాఅత్‌ను నలు వైపుల నుండి హింసించేవారు.'' "అహ్మదీయులను హతమార్చుట, వారి గృహములను దోచుకొనుట, వారి ఆస్తులను వశపరచుకొనుట, వారి స్త్రీలకు విడాకులు ఇవ్వకుండానే మరో చోట వివాహము చేయుట ధర్మబద్ధమే కాదు, పుణ్యకారణమని మౌల్వీలు తీర్పు నిచ్చిరి. (నేడు కూడ ఇది జరుగుచున్నది. కాని ఆ కాలములో చాలా బీదలుండిరి. చాలా కఠినముగా వ్యవహరించేవారు. ఈ వ్యవహారము మౌల్వీలతో ఎల్లప్పుడు జరగినది. నేటి వరకు కొనసాగుచున్నది. కాని ఆ కాలములో జమాఅత్ అతి తక్కువ వున్నందున కఠినము తారాస్థాయికి చేరి యుండెను. ఇట్లనిరి) తమ ఆశ, ఈర్ష్యలను పూర్తి చేసుకొనుటకు సాకులు వెతికే దుష్టులు, దురుద్దేశులు ఈ తీర్పును పాటించడం మొదలు పెట్టిరి. (నికాహ్ చేసుకోకుండానే స్త్రీలను ధర్మబద్ధం చేసుకొనిరి. అనగా అహ్మదీయుల నుండి విడాకులిప్పించి తాము నికాహ్ చేయించుకొనిరి. ఇట్లనిరి.) "అహ్మదీయులు గృహముల నుండి వెడలగొట్టబడి ఉద్యోగముల నుండి తొలగించబడుచుండిరి.'' (అహ్మదీయులు గృహముల నుండి వెడలగొట్టబడి ఉద్యోగముల నుండి తొలగించబడుచుండిరి.) "వారి ఆస్తులను బలవంతముగా వశపరచుకొనుచుండిరి. అనేకులు ఈ జగడమాడువారితో మోక్షము పొందే స్థితి కనిపించక విధి లేక ప్రస్థానము చేసేవారు. ప్రస్థానమునకు ఖాదియానే వారికి కనిపించేది. వారు ఖాదియాన్ రావడంతో అతిథుల ఖర్చులు మరింత ప్రగతి చెందినవి.'' (పెరిగినవి. "అప్పుడు జమాఅత్ ఒక్క వెయ్యి రెండు వెయ్యిల వరకు ప్రగతి చెందెను. కాని వారిలో ప్రతి ఒక్కరు హింసకు గురయ్యేవారు''. (జమాఅత్ సంఖ్య ఒక్క వెయ్యి రెండు వేల వరకు చేరి యుండెను. కాని ప్రతి ఒక్కరు శత్రువు హింసకు గురయ్యేది) "ఒక్క వెయ్యి రెండు వేల మంది అనుక్షణం తమ ప్రాణము, తమ గౌరవము, తమ ఆస్తి, తమ ధన రక్షణ వ్యాకులతలో యుండేవారు, దివారాత్రులు ప్రజలతో చర్చలు, వివాదములలో నిమగ్నమై యుండేవారు. ప్రపంచమంతటా ఇస్లాం ప్రచారము కొరకు వారు ధనము చెల్లించుట, ధర్మము నేర్చుకొనుటకు ఖాదియాన్ వచ్చేవారి కొరకు అతిథ్య భారమును మోయుట, ఇంకా తమ పీడిత వలస సోదరుల ఖర్చులను భరించుట ఒక ఆశ్చర్యకరమైన విషయము.'' (ఈ చరిత్ర కూడ మనకు తెలిసియుండవలెను. సాధారణ విషయము కాదు) "వందలాది మంది రెండు పూటలు జమాఅత్ సంత్రంలో భోజనం చేసేవారు. పలువురు ఇతర నిరుపేదల అవసరముల ఏర్పాటు కూడ చేయవలసి వచ్చును. ప్రస్థానము చేసి వచ్చేవారి అధిక సంఖ్య, అధిక అతిథుల వలన అతిథి గృహము కాక ప్రతి ఒక్కరి గృహములో (ఖాదియాన్‌లో) అతిథి గృహముగా మారేది.'' "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గృహములోని ప్రతి గది శాశ్వత అతిథి గృహముగా మారేది.'' (అనగా ప్రతి గదిలో కుటుంబము నివాసముండెడిది. అనగా ఒక్కొక్క గది ఒక్కొక్క కుటుంబమునకు లభించియుండెను. గృహముగా మారి యుండెను.) "అందులో ఎవరో ఒకరు వలసదారులు, కుటుంబము యుండెడిది. అనగా భారము మానవుని శక్తి కంటే మించి పెరిగి యుండెను. ఉదయించు ప్రతి ఉదయము తనతో క్రొత్త క్రొత్త ఆపదలను, క్రొత్త క్రొత్త బాధ్యతలను తీసుకొని వచ్చేది. అస్తమించు ప్రతి సాయంత్రము తనతో క్రొత్త క్రొత్త ఆపదలు, బాధ్యతలను తీసుకొని వచ్చును. కాని أَلَيْسَ اللّٰهُ بِكَافٍ عَبْدَهُ మధురమైన గాలి అన్నిటిని కట్టెపుల్ల వలే మటుమాయము చేసేది. జమాఅత్ భవనములను పెకిలి వేయుదుమని హెచ్చరించిన మేఘములను కొద్ది సమయములోనే అల్లాహ్ కృప, దయ రూపంలో మారిపోయేది. వాటి ఒక్కొక్క చినుకు కురుస్తూ أَلَيْسَ اللّٰهُ بِكَافٍ عَبْدَهُ ద్వారా ధైర్యము కల్పించేది.''

(దావతుల్ అమీర్ - అన్వారుల్ ఉలూమ్ సంపుటి 7 పుట 565, 566)


అనగా ఇంత కఠిన పరిస్థితిలో కూడ అల్లాహ్ మాకు సరిపోవును, పరిస్థితులు ان شاء الله మారిపోవునని నమ్మకముండేది. నేడు కూడ పాకిస్తాన్‌లో ప్రత్యేకముగా ఇతర దేశములలో పరిస్థితులు ఇబ్బందికరముగా యున్నవి. అయినను అప్పటి భీకర స్థితి లేదు. ఆర్థికముగా కూడ మెరుగ్గా యున్నారు. ఇతర ఏర్పాట్లు కూడ అల్లాహ్ తాలా కృపానుసారము చాలా మెరుగ్గా యున్నవి. అల్లాహ్ శుభములు బహిర్గతమగుచున్నవి. అల్లాహ్ తాలా కృపానుసారము అహ్మదియ్యత్ ప్రపంచ కోణములకు వ్యాపించినది. ప్రస్థానము చేసి ఒక్క చోట ఏరడం లేదు. అహ్మదీయులు ప్రపంచములో వ్యాపించుచున్నారు. కొరత ఏర్పడినచో బయటకు వెళ్లగా అల్లాహ్ తాలా కృపానుసారము సౌకర్యములు కలుగుచున్నవి. కొన్ని ఆపదలు వచ్చినను أَلَيْسَ اللّٰهُ بِكَافٍ عَبْدَهُ ఆదుకొనును. నేడు కూడ మనకు ఆసరాగా నిలుచుచున్నది. ప్రపంచ నలు మూలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్రములు కొనసాగుచున్నవి. మనము అల్లాహ్‌తో స్మరించినచో అల్లాహ్ ఎన్నడు వీడలేదు, ان شاء الله వీడడు కూడ. నిస్సందేహముగా త్యాగములు సమర్పించవలసి యుండును. అహ్మదీయులు అల్లాహ్ కృపానుసారము ఇచ్చుచున్నారు కూడ. కాని ప్రతి త్యాగము మనకు ఒక నూతన మార్గమును చూపును. అల్లాహ్ ప్రసాదించుటలో ఎలాంటి లోపము రానివ్వడు.

దైవ రక్షణ మహిమ గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఒక సంఘటన ఇట్లు తెలిపిరి. "దైవ రక్షణ ఉదాహరణలో భాగంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితములోని ఒక సంఘటనను ప్రస్తావింతును. లా కాలెజ్ లాహోర్ ప్రిన్సిపల్ కుంవర్ సేన్ తండ్రికి హజ్రత్ గారితో సత్సంబంధముండెను. ఎంత వరకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఎప్పుడైనా నగదు అవసరమున్నచో వారితో రుణము తీసుకునేవారు. (ఈ కుంవర్ సేన్ గారు హిందువులు.) వారికి కూడ హజ్రత్ గారి పట్ల ఎంతో అభిమానముండెను.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL / 2016 / 68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 01 DEC 2022 Issue No. 48.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

జీలం వాజ్యములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరపున వాదించాలని వారు తమ కుమారునికి టెలిగ్రామ్ పంపిరి. ఈ అభిమానమునకు కారణమేమనగా యవ్వనంలో వారు మరి కొందరు మిత్రులతో కలిసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెంట సియాల్కోట్‌లో నివాసముండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా అనేక సంకేతములను చూచిరి. ఆ సంకేతములలో ఒక సంకేతము ఏమనగా ఒక రాత్రి వారు (అ) మిత్రులతో కలిసి నిద్రించుచుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రాత్రి నిద్ర లేచిరి. గృహములో ప్రమాదమున్నదని వారికి ఆలోచన కల్పించబడెను. మిత్రులందరిని లేపి గృహములో ప్రమాదమున్నది, కనుక బయటికి వెళ్లవలెనని అనిరి. నిద్ర వలన మీకు అనుమానము కలిగినదని మిత్రులందరు మరల నిద్రించిరి. కాని వారి ఆలోచన పెరిగినది. మరల మిత్రులను లేపి పై కప్పులో బెనికిన శబ్దము వచ్చుచున్నది. గృహమును ఖాళీ చేయాలని అనిరి. మీరు మా నిద్రను ఎందుకు పాడు చేయుచున్నారు. కొన్ని కట్టెలలో ఇటువంటి శబ్దము కీటకముల వలన వచ్చును. ఇది సాధారణ విషయమేనని మిత్రులనిరి. సరే మీరు నా మాట వినే బయటికి వెళ్లండని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్టుదలతో అనిరి. తుదకు మిత్రులు విధిలేక బయటికి వెళ్లిరి. నా వల్లనే అల్లాహ్ ఈ గృహమును ఇంకా పడకుండా ఆపినాడని వారికి నమ్మకమున్నందున ముందు మీరు బయటికి వెళ్లండి తర్వాత నేను వస్తాను అనిరి. మిత్రులు బయటికి వచ్చిన తర్వాత వారు ఒక్క పాదము మెట్లపై పెట్టగానే పై కప్పు పడిపోయినది. చూడండి! పై కప్పు స్థితిని చూచి ఇది పడునని అర్థము చేసుకొనుటకు వారు ఇంజనీర్ కాదు. ఇంకా వారు బలవంతముగా ప్రజలను నిద్రలేపినంత వరకు పై కప్పు తన స్థానములో అలాగే యున్నది. వారు బయటికి వెళ్లనంత వరకు అది పడిపోలేదు. కాని వారు పాదము లేపగానే పై కప్పు పడిపోయినది. ఇదేదో అనుకోకుండా జరిగినది కాదు. రంక్షించే ఉనికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను రక్షించదలచెను. అందుకే వారు బయటికి వచ్చిన తర్వాతనే అది కుప్పకూలినది. కనుక రక్షించు ఉనికి లక్షణమునకు ఇది సాక్ష్యము. అందుకు ఒక సజీవ సాక్షి గలడు.”

(హస్తి బారీ తాలా – అన్వారుల్ ఉలూమ్ సంపుటి 6 పుట 324,325)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ చూపిన మరో సంఘటనను ప్రస్తావించుచు ఇట్లనిరి. “హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా ప్రస్తావించేవారు. ఒక సారి నేను అమృత్సర్ నుండి బటాలాకు వచ్చుటకు టాంగాలో ఎక్కినాను. ఒక భారీ శరీరము గల హిందువు కూడ నాతో టాంగాలో కూర్చొనెను. అతడు నా కంటే ముందు టాంగాలో కూర్చున్నాడు. తన సౌకర్యము కొరకు తన పాదములను మంచిగా చాపినాడు. తుదకు నేను కూర్చొనే ముందటి చోటును కూడ ఆక్రమించుకొనెను. (అందులో కూడ ఆటంకము కలిగించెను) కనుక (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి) నేను చాలా కొద్ది స్థలములో కూర్చున్నాను. ఆ రోజులలో వ్యక్తి స్పృహ కోల్పోయే స్థితిలో ఎండ తీవ్రముగా పడుచుండెను. నన్ను ఎండ నుండి రక్షించుటకు అల్లాహ్ (ఏమి చేసినాడనగా) ఒక మేఘమును పంపెను. అది టాంగాపై నీడ పరుచుచుమా వెంట బటాలా వరకు వచ్చెను. ఈ దృశ్యమును చూచి మీరు అల్లాహ్ సమీపులుగా కనిపించుచున్నారని ఆ హిందువు అనెను.”

(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 17 పుట 534,535)

మానవుడు ఆశ్చర్య పడే విధముగా అల్లాహ్ తన దాసులతో వ్యవహరించును. కాని ఆరాధన అనే నిబంధన గలదు. ఇటువంటి వ్యక్తి అంతము తప్పక శుభమగును. బాహ్యముగా అతడు ప్రాపంచిక వ్యక్తుల దృష్టిలో అవమానమును ఎదుర్కొనును. కాని తుదకు అతడు సత్కారము పొందును. బాహ్యముగా అతడు నిందకు గురికావచ్చును. కాని తుదకు అతడు సత్కార్యుడని తేలును. ఒక రకంగా అతని ఆరంభము ఆరాధన కాగా అతని అంతము సహాకారమగును.” అనగా అల్లాహ్ సరియైన దాసుడై అతన్ని ఆరాధాంచినచో, అతని దాసునిగా యున్నచో అల్లాహ్ సహాయము వెంట యుండును. అల్లాహ్ తాలా ప్రతి దుష్టమునకు వ్యతిరేకముగా సహకరించును.

తన శిశువులపై మంచి ప్రభావము వేయుట, సత్కార్యములను పంచి పెట్టుట, శిశువుల శిక్షణ, మానవత్వము పట్ల కలత విషయములో ఒక సాధారణ బోధకుడు, అల్లాహ్ పంపిన అవతారుని మధ్య చాలా వ్యత్యాసముండును. దీనిని ఒక ఉదాహరణతో వివరించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. హజ్రత్ మున్షి అహ్మద్ జాన్ లుధ్యానా గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేయక ముందే మృతి చెందిరి. కాని వారి ఆధ్యాత్మిక కాంతి చురుకుగా వున్నందున ప్రకటన కంటే ముందే వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఇట్లు వ్రాసిరి.

అనగా మా లాంటి రోగుల చూపు మీపైనే యున్నది. మీరు అల్లాహ్ కొరకు మసీహా (వైద్యులు) కాగలరు.

వారు (అనగా మున్షి అహ్మద్ జాన్ గారు) తమ సంతానమునకు ఉపదేశించిరి. నేనిప్పుడు మరణించుచున్నాను. కాని మిర్జా గారు ఒక ప్రకటన తప్పక చేయుదురను విషయమును మంచిగా గుర్తుంచుకొనుము. మిర్జా గారిని తప్పక స్వీకరించవలెని నేను మీకు మరణాదేశమిచ్చుచున్నాను. అనగా వారింత స్థాయి ఆధ్యాత్మిక మహాపురుషులై యుండిరి. వారు 12 సం॥ల వరకు తమ బోధకుని సేవలో ఎడ్లతో నడిచే గిర్ని నడిపిరి.” (బోధకుడు ఎద్దు స్థానమున వీరిని పెట్టినారు కావచ్చును.) “12 సం॥ల వరకు అతని కొరకు పిండి పట్టిరి. అప్పుడు వారు ఆధ్యాత్మిక పాఠములు నేర్పసాగిరి.” (అనగా 12 సం॥ల వరకు ఎద్దు వలె గిర్నిలో పిండి పట్టిన తర్వాత వారికి ఆధ్యాత్మిక పాఠములు నేర్పసాగిరి.) ఇట్లనిరి. “అప్పుడు ఆధ్యాత్మికులనబడేవారు (ఆ కాలపు గురువులు, ఆధ్యాత్మికులనేబడే వారు) కూడ ప్రజలకు ఆధ్యాత్మిక విషయములు బోధించుటకు చాలా లోభితనముతో వ్యవహరించేవారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ విషయములన్నిటిని ప్రపంచమునకు చెప్పడమే కాకుండా వారి కంటే వేల రెట్లు అధికముగా చెప్పిరి. ప్రజలకు తెలియని విషయములు చెప్పిరి. ఈ విధముగా విద్యలను వారు ప్రపంచమంతటా వ్యాపింపజేసిరి. కాని హదీసులలో తెలిపినట్లు ప్రపంచము వాటిని గౌరవించలేదు. (ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 25 పుట 23,24)

ప్రపంచమును సవరించి, అల్లాహ్‌కు చేరువగా చేయుచుటకు పంపిన వ్యక్తులతో సాధారణ, బాహ్య స్థితిలో బోధకులైన వారు వ్యక్తులు పోటీ పడలేరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా ఇట్లు ఉపదేశించిరి. “అల్లాహ్ అతని సృష్టిలో ఏర్పడిన అంతరమును దూరము చేసి ప్రేమానురాగ, అభిమాన బంధమును మరల ఏర్పాటు చేయుటకు అల్లాహ్ నన్ను నియమించెను.”

వారిట్లనిరి. “ప్రపంచ తెర నుండి కనుమరుగైన ధార్మిక సత్యములను బహిర్గత పరచుటకు, మానసిక అంధకారముల క్రింద నలిగిపోయిన ఆధ్యాత్మికతను చూపుటకు.”

ఇట్లనిరి. “అన్నిటి కంటే కాంతివంతమైన దైవ ఏకత్వమును అన్యారాధన కలుషితము నుండి పవిత్రము చేసి ప్రపంచములో మరల శాశ్వతముగా నాటుటకు.”

(లెక్చర్ లాహోర్ – రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 180)

బైఅత్ హక్కును చెల్లించుచు అల్లాహ్‌తో సరియైన సంబంధము ఏర్పాటు చేసుకొనుటకు అల్లాహ్ మనందరిని అనుగ్రహించుగాక! ధార్మిక సత్యములను గుర్తించి వాటిని అమలు చేయువారమగుదుము గాక! ఆధ్యాత్మికతలో ప్రగతి చెందువారమగుదుము గాక! నిజమైన దైవ ఏకత్వముతో కాంతిని పొందువారమగుదుము గాక! అల్లాహ్ ప్రపంచమును కూడ దీనిని గురించే అనుగ్రహమివ్వుగాక! ప్రత్యేకముగా ముస్లిం సమాజము కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కలతను, బాధను గ్రహించుచు వారి బైఅత్‌లో చేరు అనుగ్రహము కల్గించుగాక!

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz